RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY | తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 21 ISSUE NO : 21 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | మంగళవారం, జూలై 8, 2025 Tuesday, July ,8, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /-

## భారత్, పాక్‌ను ఒకే త్రాసులో
# తూకం వేయలేం : మోదీ



బ్రెజిల్ ,జులై,07: జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు పొరుగుదేశం పాకిస్థాన్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.బ్రెజిల్‌లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు.పాక్ ఉగ్రవాద మద్దతుదారని, భారత్ ఉగ్రవాద బాధిత దేశమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేమన్నారు. 'పాకిస్థాన్ ఉగ్రవాదులకు మద్దతుగా నిలుస్తోంది. భారత్ మాత్రం ఉగ్రవాద బాధితురాలిగా ఉంది. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేం' అని ప్రధాని పేర్కొన్నారు. ఉగ్రవాదులకు మౌనంగా మద్దతు ఇవ్వడం కూడా ఆమోదయోగ్యం కాదని వ్యా ఖ్యానించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడిని ఖండించడంలో భారతదేశానికి మద్దతుగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు.బ్రెజిల్‌లోని రియో డీ జెనీరలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతోంది.

## పహల్గాం ఉగ్ర దాడిని ఖండించిన బ్రిక్స్..





రియో డీ జెనీరో,జులై,07: పహల్గాం ఉగ్ర దాడిని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఉగ్రదాడులు ఎక్కడ జరిగినా ముక్త కంఠంతో ఖండిస్తున్నామని, టెర్రరిజం ఏ రూపంలో ఉన్న వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశాయి. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి.

ఈ మేరకు బ్రెజిల్‌లోని రియో డీ జెనీరలో జరుగుతున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో 'రియో డీ జెనీరో డిక్లరేషన్'ను సభ్యదేశాలు విడుదల చేశాయి. 'ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకిస్తున్నాం. క్రాస్ బార్డర్ టెర్రరిజంతోపాటు ఉగ్రమూకలకు నిధులు అందిస్తూ, ఆశ్రయం కల్పించడాన్ని ఖండిస్తున్నారు.

## ప్రకృతి కాపాడండి..
# పచ్చదనాన్ని రక్షించండి
## - అమ్మ పేరుతో రెండు మొక్కలు నాటాలి
### - వనమహోత్సవం ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీయం రేవంత్



రంగారెడ్డి,జులై,07,తెలంగాణ దిశ: వనమే మనం, మనమే వనం అని పెద్దలు చెప్పారని, ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వనమహోత్సవం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని యూనివర్సిటీ ప్రాంగణంలో రుద్రాక్ష మొక్కను నాటి వనమహోత్సవం-2025 ను ప్రారంభించారు. యూనివర్సిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను సందర్శించారు. ఈ సందర్బంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. ఈ సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 18 కోట్ల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, లక్ష్యాన్ని పూర్తి చేయుటకు ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ఒవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అమ్మ పేరుతో ఒక మొక్కను నాటాలని దేశ ప్రధాని పిలుపునిచ్చారని, ప్రధాని పిలుపును సాదరంగా ఆహ్వానిస్తూ ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో రెండు మొక్కలు నాటాలని కోరారు. అమ్మలు కూడా పిల్లల పేరుతో మొక్కను నాటాలని, ప్రతీ ఇంట్లో కనీసం రెండు మొక్కలు నాటాలని, మీ పిల్లల్లాగే నాటిన మొక్కలను సంరక్షిస్తే తెలంగాణ రాష్ట్రమంతా పచ్చదనంతో నిండిపోతుందన్నారు. మహిళలను ప్రోత్సహిస్తూ మా ప్రభుత్వం ముందుకు వెళుతోందని, సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను ఆడబిడ్డలకు అప్పగించామని, ఆర్టీసీలో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాకుండా, మైక్రోసాఫ్ట్ సంస్థలు ఉండే చోట మహిళా సంఘాలు తయారు చేసిన వస్తువులను మార్కెటింగ్ చేసుకునే సదుపాయం కల్పించామని అన్నారు.



## సెకన్ల వ్యవధిలో ముంచెత్తేసిన
# టెక్సాస్ వరదలు...
### 59 మంది మృతి..
### మృతుల సంఖ్య పెరిగే ఛాన్స్

వాషింగ్టన్,జులై,07: ఊహించని రీతిలో వచ్చిన వరదలు టెక్సాస్‌ను అతలాకుతలం చేశాయి. నెలల పాటు కురవాల్సిన వర్షమంతా కొన్ని గంట్లోనే కురవడంతో టెక్సాస్ హడలెత్తిపోయింది. ఏకధాటిగా కుండపోత వర్షం కురవడంతో గ్వాడాలుపే నది ఒక్కసారిగా ఉప్పొంగడంతో సెకన్ల వ్యవధిలోనే వరదలు ముంచెత్తాయి. ప్రజలు తేరుకునేలోపే ముంచేశాయి. ఇందుకు సంబంధించిన దృశ్యాలు వైరల్ అవుతున్నాయి.అగ్రరాజ్యం అమెరికాలోని టెక్సాస్‌లో కుండపోత వర్షాలు కురిశాయి. ఏకధాటిగా కురిసిన వర్షాలకు టెక్సాస్ అల్లాడిపోయింది.

## కేంద్రమంత్రి మాండవీయతో సీయం రేవంత్ భేటీ
# క్రీడా యూనివర్శిటీపై చర్చ



న్యూఢిల్లీ, జులై 7: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర ఎంపీల బృందంతో కలిసి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. రెండు రోజులు ఈ పర్యటనలో భాగంగా రోజు మధ్యాహ్నం కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయ తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సమావేశంలో సీఎంతో పాటు ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రితో తెలంగాణలో ఏర్పాటు చేయనున్న క్రీడా యూనివర్సిటీ పై చర్చించారు. అలాగే ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణపై కూడా సీఎం రేవంత్ రెడ్డి మన్సుఖ్ మాండవీయ తో చర్చించినట్లు తెలుస్తోంది.-ఈ సవవేశం అనంతరం కేంద్రమంత్రులు అమిత్‌షా,జేపీ నడ్డా, మనోహర్?లాల్ ఖట్టర్?తోనూ భేటీ కానున్న సీఎం రేవంత్ రెడ్డి ఎంపీ బృందం బేటీ కానున్నారు. హైదరాబాద్ మెట్రో రైల్ రెండో దశ విస్తరణ పనులకు సంబంధించి , రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణాలకు కేంద్ర స్థాయిలో మద్దతు పొందడమే లక్ష్యంగా చర్చలను జరపనున్నారు. అలాగే వర్షాకాలం పంటలు సాగు ప్రారంభమైన నేపథ్యంలో రాష్ట్రంలో యూరియా, ఎరువుల కొరతపై కేంద్ర మంత్రి జేపీ నడ్డాను సీఎం రేవంత్ కలవనున్నారు. రసే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

## రాజ్యాంగం పిల్లల పెంపకం లాంటిది
# దాన్ని మార్చలేం
### - భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ కర్



న్యూఢిల్లీ, జులై 7: భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ కర్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. గత కొంతకాలంగా భారత రాజ్యాంగంపై జరుగుతున్న చర్చల నేపథ్యంలో.. మన రాజ్యాంగ పీఠిక పిల్లలకు తల్లిదండ్రుల పెంపకం లాంటిదని, ఎంత ప్రయత్నించినా దాన్ని మార్చడం సాధ్యమవదని అన్నారు. సోమ వారం కొచ్చిలోని నేషనల్ యూనివ ర్శిటీ ఆఫ్ అడ్వాన్స్‌డ్ లీగల్ స్టడీస్ (ఎన్‌యూఏఎల్‌ఎస్) లో విద్యార్థులు, అధ్యాపకులతో సంభాషణ సందర్భంగా మాట్లాడిన ఆయన.. రాజ్యాంగ పీఠిక విషయంలో అనేక సవాళ్లు ఉన్నాయి. ఇది పిల్లలను పెంచడం లాంటిది, ఎవరు ఎంత ప్రయత్నించినా వారి పెంపకంలో నుంచి వచ్చిన లక్షణాలే కొనసా గుతా యి. ఎవరూ మా ర్చలేరు. అది కుదరదు ' అన్నారు. చారిత్రాత్మకం గా, ఏ దేశ పీఠికను ఎప్పుడూ మార్చలేదని, కానీ ఎమర్జెన్సీ సమయంలో భారత రాజ్యాంగాన్ని మార్చడం విచారకరమని అభిప్రాయ పడ్డారు. మన ప్రజాస్వామ్యంలో అత్యంత చేదు కాలమైన ఎమర్జెన్సీ సమయంలో మన రాజ్యాంగ పీఠికను మార్చారు.

## రేవంత్ రెడ్డి నోరు విప్పితే
# డ్రైనేజీ కంపు,గబ్బు మాటలు
### సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు...



హైదరాబాద్,జులై,07,తెలంగాణ దిశ: తెలంగాణ భవన్లో మెదక్ కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ సీఎం రేవంత్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. "సిద్దిపేట అంటే పందులు గుర్తుకు వచ్చేవి.. మెదక్ అంటే గాడిదలు గుర్తుకు వస్తాయని హరీష్ రావు చెప్పారు.. సిద్దిపేటలో పందులు మాయం అయ్యాయి కానీ మెదక్‌లో మాత్రం ఇంకా కొన్ని గాడిదలుఉన్నాయి.. వాటి సంగతిని బీఆర్ఎస్ కార్యకర్తలు చూసుకుంటారు.. రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెట్టాల్సిన సమయం వచ్చింది. ఎన్టీఆర్ ,చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి ,రోశయ్య, కేసీఆర్ లాంటి ముఖ్యమంత్రులను చూసిన ప్రజలు రేవంత్ రెడ్డిని చూసి ఛీ అనుకుంటున్నారు.. రేవంత్ రెడ్డి నోరు విప్పితే డ్రైనేజీ కంపు, గబ్బు మాటలు, గబ్బు వ్యవహారాలు.. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ గురించి ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం న్యాయమా?.. తెలంగాణ సీఎం కుర్చీలో కూర్చునే భాగ్యం రేవంత్ రెడ్డికి రావడానికి కారణం కేసీఆర్ కాదా? కెసిఆర్, బీఆర్ఎస్ లేకపోతే గులాబీ జెండా ఎగరకపోతే ఇవాళ తెలంగాణ వచ్చేదా?.. హరీష్ రావు దగ్గర రేవంత్ రెడ్డి శిష్యరికం చేసిండు. హరీష్ రావు మంత్రి అయినప్పుడు ఇదే తెలంగాణ భవన్ ముందు రేవంత్ డ్యాన్సులుకూడా చేశాడు రేవంత్ రెడ్డి లాంటిలేకిముఖ్యమంత్రిని ఇప్పటివరకు చూడలేదు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గ్రామాల్లోతిడుతున్నతిట్లు ఇప్పటిదాకాచరిత్రలోఏముఖ్య మంత్రిని తిట్టలేదు అని కేటీఆర్ తెలిపారు.

## కుండపోత వర్షాలకు
# హిమాచల్
# అతలాకుతలం



భారీ వర్షాలు, విరిగి పడుతున్న కొండ చరియలు, ఆకస్మిక వరదలతో హిల్ స్టేట్ హిమాచల్‌ప్రదేశ్ అతలాకుతలమవుతోంది. జూన్ 20న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి జులై 6 నాటికి దాదాపు 23 ఆకస్మిక వరదలు సంభవించాయి. 19 క్లౌడ్ బరస్ట్‌లు, 16 చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ప్రకృతి విపత్తులో భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. వర్షాల కారణంగా సంభవించిన ప్రమాదాల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకూ మరణించిన వారి సంఖ్య 78కి పెరిగినట్లు అధికారులు తాజాగా వెల్లడించారు. ఇందులో వర్ష సంబంధిత ఘటనల్లో 50 మంది ప్రాణాలు కోల్పోగా.. రోడ్డు ప్రమాదాల్లో 28 మంది మరణిం చినట్లు రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ తెలిపింది. 'హిమాచల్ ప్రదేశ్‌లో వర్షాల కారణంగా సంభవించిన ఘటనల్లో జులై 6 నాటికి మొత్తం మరణించిన వారి సంఖ్య 78కి చేరుకుంది' అని వెల్లడించింది. ఇక ఈ వర్షాలు, వరదల కారణంగా 37 మంది గల్లంతయ్యారు. వారి కోసం సహాయ బృందాలు తీవ్రంగా గాలిస్తున్నాయి. మరోవైపు 115 మంది గాయ పడ్డారు. ఈ విపత్తు కారణంగా దాదాపు రూ.500 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు ప్రభుత్వం అంచాన వేస్తోంది. ఈ వర్షాలకు రెండు జాతీయ రహదారులు సహా దాదాపు 243 రోడ్లను అధికారులు మూసి వేశారు. 278 విద్యుత్ కేంద్రాలు, 261 నీటి ప్రాజెక్టులు మూతపడ్డాయి. మరోవైపు నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఉరుములు, మెరుపులతో కూడి భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరిం చింది. అదేవిధంగా జులై 8, 9 తేదీల్లోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ మేరకు పలు జిల్లాలకు అలర్ట్ జారీ చేసింది. సిర్మౌర్, కాంగ్రా, మండి.. ఈ మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్ ఇచ్చింది. సిమ్లా, సోలన్, హమీర్‌పూర్, బిలాస్‌పూర్, ఉనా, కులు, చంబా.. ఈ ఏడు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

# పాల వ్యాపారికి టోకరా ఇచ్చిన ఉద్యోగి

## - రూ. 2.15 లక్షల నగదు, సెల్ ఫోన్ చోరీ
## - చోరీ చేసిన నగదు స్వాధీనం, నిందితుల రిమాండ్

**కుత్బుల్లాపూర్, జూలై 07, (తెలంగాణ దిశ) :**పాల వ్యాపారంలో యజమానికి నమ్మకంగా పనిచేసే ఉద్యోగి తిన్నింటి వాసాలు లెక్క పెట్టాడు. యజమాని ఇంట్లో లేని సందర్భంలో 2.15 లక్షల నగదు, అత్యంత విలువైన సెల్ ఫోన్ ను చోరీ చేసి పోలీసులకు దొరికిపోయాడు. జీడిమెట్ల పోలీసుల కథనం ప్రకారం.. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో సంగమేష్ అనే పాల వ్యాపారి కుటుంబంతో కలిసి నివసిస్తున్నాడు. అతని పాల వ్యాపారానికి చేదోడు వాదోడుగా ఉండడానికి ఆసిఫ్ అనే యువకుడిని ఉద్యోగం కుదుర్చుకున్నాడు. కొంతకాలంగా ఆసిఫ్ సంగమేష్ కు వ్యాపారంలో సానుకూలంగా పనిచేసేవాడు. ఈనెల 3న రాత్రి 9 గంటలకు సంగమేష్ తాను ఫంక్షన్కు వెళ్లే హడావిడిలో 3.50 లక్షల నగదు బ్యాగును, వివో సెల్ ఫోను అల్మారులో పెట్టి తాళం వేయకుండా హడావుడిగా ఫంక్షన్ కు వెళ్లిపోయాడు. అల్మారా లో డబ్బులు, సెల్ ఫోన్ భద్రపరిచిన విషయం సంగమేష్ తన కూతురికి చెప్పడం ఆసిఫ్ విన్నాడు. సంగమేష్ బయటకు వెళ్లిన అనంతరం ఆసిఫ్ తన మిత్రులైన మహమ్మద్ ఆసిఫ్, మహమ్మద్ అమీర్ లకు ఈ విషయం చెప్పి నగదు, విలువైన సెల్ ఫోను చోరీ చేద్దామని పథకం వేశారు. సంగమేష్ కుటుంబ సభ్యులు అందరూ ఫంక్షన్కు వెళ్లిన విషయం నిర్ధారించుకొని సంగమేశ్ ఇంట్లోకి వెళ్లి అల్మారా లో భద్రపరిచిన 3.50 లక్షల నగదు కలిగిన బ్యాగును, విలువైన సెల్ ఫోను ను చోరీ చేసి ముగ్గురు పారిపోయారు. ఫంక్షన్ నుండి ఫంక్షన్ నుండి తిరిగి వచ్చిన సంగమేశ్ అల్మరాలో భద్రపరిచిన నగదు బ్యాగు, విలువైన సెల్ఫోన్ కనిపించకపోవడంతో జీడిమెట్ల పోలీసులను ఆశ్రయించాడు. ఫిర్యాదు రాగానే జీడిమెట్ల పోలీసులు డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ఎస్. కనకయ్య, డి.ఎస్.ఐ శ్యాంబాబు, వారి బృందం చోరీ జరిగిన సంగమేష్ ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం వారు ఒక నిర్ధారణకు వచ్చారు. ఇది సంగమేష్ కు అత్యంత దగ్గరగా ఉండే వ్యక్తులే చోరీకి పాల్పడి ఉంటారని భావించి తమ దర్యాప్తును వేగవంతం చేశారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు సంగమేశ్ ఇంటి చుట్టుపక్కల ఐదు కిలోమీటర్ల మేర 130 సీసీ కెమెరాలు క్షుణ్ణంగా పరిశీలించారు. దీంతో సంగమేశు వద్ద పాల వ్యాపారంలో సహాయకుడిగా పని చేసే ఎండి ఆసిఫ్, అతనికి చోరీలో సహకరించిన మహమ్మద్ ఆసిఫ్, మహమ్మద్ అమీర్ లను పోలీసులు పట్టుకున్నారు. ముగ్గురిని తమదైన శైలిలో జీడిమెట్ల పోలీసులు ప్రశ్నించడంతో తామే ఆ చోరీకి పాల్పడ్డామని నేరాన్ని అంగీకరించారు. అయితే నిందితులు ఎండి ఆసిఫ్ కు ఆర్థికపరమైన ఇబ్బందులు, రెండవ నిందితుడైన మహమ్మద్ ఆసిఫ్ కు, మూడవ నిందితుడైన మహమ్మద్ అమీర్ లకు ఆన్లైన్ గేమింగ్ కు అలవాటు పడి ఆర్థికంగా నష్టపోయి ఉన్నారు. కాబట్టి ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచుకోవడానికి తేలికగా



డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో ఈ చోరీకి పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించారు. అయితే చోరీ చేసిన 3.50లక్షల నగదులో 1.35 లక్షల రూపాయలను ఆన్ లైన్ గేమింగ్ లో పోగొట్టుకున్నారు. మిగిలిన 2.15లక్షల నగదును, సెల్ ఫోను ను పోలీసులు నిందితుల నుండి స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు జీడిమెట్ల పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. జరిగిన చోరీ సంఘటనపై సోమవారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ లో బాలానగర్ డిసిపి కే సురేష్ కుమార్ ఐపిఎస్, బాలనగర్ ఎసిపి నరేష్ రెడ్డి, జీడిమెట్ల ఎస్ హెచ్ ఓ మల్లేశ్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ఎస్. కనకయ్య, ఎస్ఐ శ్యాంబాబు, ఇన్వెస్టిగేషన్ పోలీసు సిబ్బంది పత్రిక సమావేశంలో పాల్గొన్నారు. సమయస్ఫూర్తిగా వ్యవహరించి జరిగిన చోరీని సకాలంలో గుర్తించి నిందితులను అరెస్టు చేసి సొత్తును రికవరీ చేసిన జీడిమెట్ల పోలీసులను డీసీపీ అభినందించారు. కేసులో జరిగిన ఇన్వెస్టిగేషన్ లో పాల్గొన్న పోలీసు సిబ్బందికి డిసిపి నగదు రివార్డులను అందించారు.

## శ్రీ రామ్ నగర్ కాలనీలో సీసీ కెమెరాలు ప్రారంభం



**నాగారం, జూలై 07, (తెలంగాణ దిశ) :**నాగారం మున్సిపల్ పరిధి 14వ వార్డు శ్రీ రామ్ నగర్ కాలనీలో సీసీ కెమెరాలను నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాగారం మున్సిపల్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీలో పర్యటించి కాలనీ సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల ఐజిఆర్ఎస్ నిధుల ద్వారా కాలనీకి మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రాఘవేంద్ర రావు, కాలనీ జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ రెడ్డి, ఆశిష్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులను వెంటనే పూర్తి చేయాలని కోరుతూ నేడు మహా ధర్నా




**నాగారం, జూలై 07, తెలంగాణ దిశ:**రాంపల్లి నుండి చర్లపల్లి వరకు యంనంపేట్ నుండి నాగారం వరకు రోడ్డు విస్తరణ పనులను వెంటనే పూర్తి చేయాలని కోరుతూ మంగళవారం ఉదయం 9గంటలకు రాంపల్లి యువజన సంఘాల ఆధ్వర్యంలో రాంపల్లి మెయిన్ రోడ్, అంబేద్కర్ విగ్రహం వద్ద మహా ధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో రాంపల్లిలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, మాజీ ప్రజా ప్రతినిధులు , యువజన సంఘాల నాయకులు, ఇస్మాయిల్ ఖాన్ గూడ నాయకులు, కరీంగూడ నాయకులు, వాహన దారులకు ప్రతి ఒక్కరూ హాజరు కావాలని కోరారు.

# అర్హులైన ప్రతి ఒక్క నిరుపేదకు సీఎం సహాయ నిధి

## - ఎమ్మెల్యే వివేకానంద్ - రూ. 32 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను 83 మంది లబ్ధిదారులకు పంపిణీ



కుత్బుల్లాపూర్, జూలై 07, (తెలంగాణ దిశ) :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ నాయకత్వంలో సోమవారం చింతల్లోని ఎమ్మెల్యే కార్యాలయంలో 83 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 40 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు చెక్కులను అంద జేశారు. ఇందులో భాగంగా 125 డివిజన్ పరిధిలో ఏడుగురు లబ్ధిదారులకు రూ. 2.56 లక్షల విలువగల చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇబ్రహీం ఖాన్, చిన్నా చౌదరి, శివ నాయక్, ప్రసాద్, మహేష్, మహిళా నాయకురాలు వినోదా తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా 126వ డివిజన్ లో ఏడుగురు లబ్ధిదారులకు రూ. 3.47 లక్షల విలువగల చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలోమాజీ కార్పొరేటర్ జగన్,



డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు మెట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు. దీంతోపాటు 127 డివిజన్ పరిధిలో ఐదుగురు లబ్ధిదారులకు రూ. 76,500 విలువ కలిగిన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, సీనియర్ నాయకులు సుధాకర్, ఓంకార్ రెడ్డి, క్రాంతి యాదవ్, కార్తీక్ గౌడ్, సతీష్ గట్టోజీ, తేజా యాదవ్ తదితరులు పాల్గొన్నారు. 128 డివిజన్ పరిధిలో నలుగురు లబ్ధిదారులకు రూ. 1,14,500 విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీక్, ఆకుల ప్రభాకర్ గుప్త, కెపి.వెంకటేష్, బండారు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. 129 డివిజన్ పరిధిలో ఎనిమిది మంది లబ్ధిదారులకు రూ. 3.09 లక్షల విలువగల చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, హెచ్ఏఎల్ బషీర్ తదితరులు పాల్గొన్నారు. 130 డివిజన్ పరిధిలో 9 మంది లబ్ధిదారులకు రూ. 3.39 లక్షల విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి, నాయకులు రాజ్ కుమార్, దుర్గా రావు, శేషా చారి, నూక రాజు,



వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా 131 డివిజన్ పరిధిలో 8 మంది లబ్ధిదారులకు రూ. 4,18,500 విలువ కలిగిన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్, నార్లకంటి బాలయ్య, బొంబాయి శ్రీను తదితరులు పాల్గొన్నారు. దీంతోపాటు 132 వ డివిజన్ లో 13 మంది లబ్ధిదారులకు రూ. 4.96 లక్షలు విలువచేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, సంపత్ గౌడ్, యేసు, ఎల్లా గౌడ్, ఆటో బలరాం, అరుణా రెడ్డి, విజయ్ హరీష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నలుగురు లబ్ధిదారులకు రూ. 1.82 లక్షల పంపిణీ చేశారు. మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు రవి కిరణ్, గాజుల సుజాత తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీ, ఇతరులకు చెందిన 18 మంది లబ్ధిదారులకు రూ. 6. 61 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి నిరుపేదల పెన్నిధి




**కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మంజూరు చేయించిన రూ. 2,10,500/- రూపాయల విలువగల "సీఎం సహాయ నిధి చెక్కులను నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కు చెందిన ఐదుగురు లబ్ధిదారులకు మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు రవి కిరణ్, పెద్దిరెడ్డి సుజాత చేతుల మీదుగా పంపిణీ చేశారు.**

(కుత్బుల్లాపూర్, తెలంగాణ దిశ)

# నిజాంపేట్ లోని జంగరి కుంట స్థలాన్ని పూర్తి స్థాయి పార్కుగా నోటిఫై చేయాలి






**కుత్బుల్లాపూర్, జూలై 07, (తెలంగాణ దిశ) :**బాచుపల్లి మండలం నిజాంపేటలోని సర్వే నెంబర్ 17, 19, 20లో గల జంగరికుంట ప్రభుత్వ స్థలం కబ్జాలకు గురికాకుండా కాపాడాలని, గతంలో స్థానిక హ్యాట్రిక్ ఎమ్మెల్యే వివేకానంద ఎన్నికల సమయంలో కాలనీ ప్రజలకి హామీ ఇచ్చిన విధంగా, ప్రజా అవసరాల రీత్యా ఆ స్థలాన్ని పూర్తిస్థాయిలో జంగరికుంట పార్కుగా నోటిఫికేషన్ చేయాలని నిజాంపేట్ బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో కాలనీ ప్రజలు, స్థానిక బిజెపి నాయకులతో కలిసి బాచుపల్లి ఎమ్మార్వో కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నిజాంపేట్ అధ్యక్షులు బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుత టీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద మూడుసార్లు జరిగిన ఎన్నికల్లో సందర్భంగా జంగరికుంట స్థలాన్ని పార్కు చేస్తానని హామీ ఇచ్చి, ఇప్పటి వరకు నెరవేర్చకుండా కాలనీ ప్రజలను మభ్య పెడుతున్నారని అన్నారు. కాలనీ ప్రజలు మూకుమ్మడిగా బిఆర్ఎస్ కి ఓట్లు వేసి ఎమ్మెల్యే గా గెలిపిస్తే ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చడం లేదని అన్నారు. ఇదే పార్కు గురించి 2022లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కూడా అప్పటి ఎమ్మార్వో కు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. కొంతమంది తప్పుడు పత్రాలతో జంగరికుంట స్థలాన్ని కబ్జా చేయాలని చూస్తున్న వారిపై చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. పాత నక్ష ప్రకారం ఎమ్మెల్యే హామీ ఇచ్చిన విధంగా ప్రభుత్వ స్థలాన్ని కాపాడి జంగరి కుంట పార్క్ వేసి హద్దులు ఏర్పాటు చేస్తే స్థానిక ప్రజలు వారి సొంత డబ్బులను వెచ్చించి పార్కుగా అభివృద్ధి చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వెంటనే ఫీల్డ్ విజిట్ చేసి సర్వే న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ సీ మోర్చా అధికార ప్రతినిధి నాగరాజు, పార్లమెంట్ మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు, ప్రధాన కార్యదర్శి సచిన్, బీజేవైఎం అధ్యక్షులు రాజేష్, కాలనీవాసులు ప్రభాకర్, శరత్, చరణ్, మహేష్, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# వందేళ్ళ చెట్లను నరికేసి, జీవరాశుల మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి

## - కలెక్టరేట్ ప్రజావాణిలో సిసిఎస్ ఫిర్యాదు







**మేడ్చల్ కలెక్టరేట్, జూలై 07, (తెలంగాణ దిశ) :**వందేళ్ల మర్రిచెట్టు నరికి వేయడంతోపాటు జీవరాశుల మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి కోరారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ ప్రతినిధులు ఈ మేరకు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. అడ్డ గోలుగా వృక్షాలను నరికేసి జీవరాశుల మృతికి కారకులైన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టొద్దని అటవీ చట్టాల ప్రకారం పెద్ద మొత్తంలో జరిమానాలు విధించి కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని నినదించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ ప్రతినిధులు కొండగళ్ల అశోక్, కందుల సత్యనారాయణ, సత్యనారాయణ రెడ్డి, సత్యనారాయణ, ఉపేందర్, శారదాంబ, సరోజిని, వరలక్ష్మి, రాధిక, సుశీల, శైలజ, విజయ, వాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ షట్టర్లకు ట్యాక్స్ అసెస్ మెంట్ చేసిన అధికారిపై చర్యలు తీసుకున్నారా...

**కాప్రా, జూలై 07, (తెలంగాణ దిశ) :**

కాప్రా సర్కిల్ ఏఎస్ రావునగర్ డివిజన్ జై జవాన్ కాలనీలోని ప్రభుత్వానికి చెందిన పది కమర్షియల్ షట్టర్లకు టాక్స్ అసెస్ మెంట్ చేసిన అధికారిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలియజేయాలని కోరుతూ సమాచార హక్కు సాధన సమితి జిల్లా కన్వీనర్ తాడూరు గగన్ కుమార్ సమాచార హక్కు చట్టం కింద కోరారు. సోమవారం జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో డిసి జగన్ కు ఈ మేరకు లేఖ అందజేశారు.



## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావుకు అభినందనల వెల్లువ

**కుత్బుల్లాపూర్, జూలై 07, (తెలంగాణ దిశ) :**బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎస్. రామచందర్ రావును సోమవారం భౌరంపేట్ మాజీ సర్పంచ్, బిజెపి మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షురాలు కొమ్ము మంగమ్మ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలతో విసిగి వేసారి పోయారని అన్నారు. ఈసారి బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

ఇందుకోసం పార్టీ నాయకులు కార్యకర్తలు కష్టపడి పని చేయాలని సూచించారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు కొమ్ము మంగమ్మ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ అధ్యక్షులుగా నిబద్ధత కలిగిన రామచంద్రరావు ను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రామచంద్రరావు నాయకత్వంలో రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి శాయశక్తుల కృషి చేస్తామని తెలిపారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలలో కాషాయ



జెండా రెపరెపలాడడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భౌరంపేట బిజెపి నాయకులు నల్ల రామచంద్రారెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## నక్సల్స్ శాంతి మంత్రం

ఆపరేషన్ కగార్ పేరుతో దండకారణ్యంలో కొనసాగుతున్న గాలింపు చర్యలతో శాంతి చర్చలకు తాము సిద్ధమేనని భారత కమ్యూనిస్ట్ పార్టీ (మావోయిస్ట్) ప్రకటించింది. గతంలో కూడా దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నక్సల్స్‌ను శాంతి చర్చలకు ఆహ్వానించడం ముఖాముఖి చర్చలు జరగడం తెలిసిందే. కానీ అవి చివరకు ఫలించలేదు. ఇప్పుడు మావోయిస్టుల్లో కూడా ఎన్నడూ లేని విధంగా నిస్పృహ ఆవరించినట్టు చత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో ఇటీవల ఎన్‌కౌంటర్‌లో బయటపడిన ఒక లేఖ బట్టి తెలుస్తోంది. నక్సలైట్లకు సురక్షిత ప్రాంతమంటూ లేకుండా పోయిందని ఆ లేఖ వెల్లడించింది. అయితే ఇప్పుడు శాంతి చర్చలు జరిపేందుకు అనువైన వాతావరణం తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) డిమాండ్ చేసింది. ఆ పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో తాజాగా విడుదల చేసిన లేఖ వెలుగులోకి వచ్చింది. అయితే మావోలు కొన్ని షరతులు విధించారు. చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర (గడ్చిరోలి), ఒడిశా, జార్ఖండ్, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఆపరేషన్ కగార్‌ను ఆపేయాలని డిమాండ్ చేశారు. విప్లవ ప్రభావిత ప్రాంతాల్లో సాయుధ బలగాలతో కొత్త క్యాంపులు ఏర్పాటు చేయొద్దన్నారు. ఈ షరతులకు ఒప్పుకుంటే తక్షణమే కాల్పుల విరమణకు సిద్ధమని ప్రకటించారు. ఆపరేషన్ కగార్ పేరుతో సాధారణ ఆదివాసీ ప్రజానీకంతోపాటు అగ్రనేతల వరకు 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని, అనేక మందిని చిత్రహింసలకు గురిచేసి చంపేస్తున్నారని, అందుకే ఈ యుద్ధాన్ని జినోసైడ్ (నరసంహారం)గా పేర్కొంటున్నట్టు వెల్లడించింది. ఈ లేఖకు చత్తీస్‌గఢ్ సిఎం విజయశర్మ స్పందించారు. మొదట ఈ లేఖ సాధికారత ఎంతవరకు ఉందో పరిశీలిస్తామని పేర్కొన్నారు. గతంలో కూడా కొన్ని సందర్భాల్లో శాంతి చర్చలకు మావోయిస్టులు పిలుపునిచ్చారన్నారు. అయితే ఇప్పుడు శాంతి చర్చలకు మావోయిస్టులు విధించిన డిమాండ్లను పరిగణనలోకి తీసుకునేది లేదన్నారు. గతంలో ప్రభుత్వం శాంతిచర్చల కోసం కమిటీలను ఏర్పాటు చేసిందని, ఇప్పుడు మావోయిస్టులే శాంతి చర్చలకు సిద్ధం అవుతుంటే వారు ఒక కమిటీ లేదా ఒక ప్రతినిధిని నియమించాలని ముఖ్యమంత్రి విజయశర్మ సూచించారు. 2026 మార్చి 31 లోగా చత్తీస్‌గఢ్‌లో నక్సలైట్లు అన్నవారెవరూ లేకుండా నిర్మూలిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. భద్రతా దళాలు నిత్యం దండకారణ్యాన్ని జల్లెడపడుతున్నాయి. ప్రభుత్వం ఒకవైపు నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం కల్పిస్తూ మరోవైపు నక్సల్ గాలింపు ముమ్మరం చేసింది. ఈ ద్విముఖ వ్యూహం బాగానే పని చేసిందని చెప్పవచ్చు. ఇదంతా ఒక్క రోజులోనే జరిగిందనడం పొరపాటు. నిఘా వర్గాలను బలోపేతం చేశారు. భద్రతా దళాల సాయంతో మావోల పట్టున్న ప్రాంతాలను నిర్వీర్యం చేయగలిగారు. అత్యాధునిక డ్రోన్లు, నిఘా పరికరాలు, కృత్రిమ మేథ, ఉపగ్రహ ఛాయాచిత్రాల వంటి సాయంతో నక్సల్ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయగలుగుతున్నారు. అలాగే నక్సల్స్ ఆర్థిక మూలాలపై కూడా దాడులు జరుగుతున్నాయి. ఎన్‌ఐఎ, ఇడి వంటి కేంద్ర సంస్థలు కొన్ని కోట్ల రూపాయల నిధులను స్వాధీనం చేసుకుంటున్నాయి. నక్సల్స్‌కు ఆర్థిక సాయం అందిస్తున్న వారిని కూడా కట్టడి చేయగలిగారు. ఇవన్నీ ఒకవైపు సాగిస్తూనే నక్సల్ ప్రాంతాల్లో మౌలిక సౌకర్యాలు బాగా విస్తరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 2014 నుంచి 2024 మధ్య కాలంలో ఆయా ప్రాంతాల్లో దాదాపు 11,503 కిలోమీటర్ల జాతీయ రహదారులు, 20 వేల కిలోమీటర్ల గ్రామీణ రహదారులు ఏర్పాటయ్యాయి. దీనివల్ల అక్కడి ప్రజల జీవన విధానాల్లో, ఆర్థిక పరిస్థితుల్లో చాలా మార్పులు వచ్చాయి. వెయ్యికి పైగా బ్యాంకు శాఖలు, 937 ఎటిఎంల ఏర్పాటుతో ఆయా ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు ముమ్మరం అయ్యాయి. 2004–2014 మధ్యకాలంతో పోలిస్తే ఇప్పుడు హింసాత్మక సంఘటనలు సగానికి సగం తగ్గాయి. ఏడాది కాలంలోనే చత్తీస్‌గఢ్ ప్రాంతంలో 380 మంది నక్సల్స్ ప్రాణాలు కోల్పోయారు. 1194 మంది అరెస్టు కాగా, 1045 మంది లొంగిపోయారు. వాస్తవంగా చెప్పాలంటే నక్సలిజ ప్రభావం చాలా వరకు తగ్గిందనే చెప్పవచ్చు. ఒకప్పుడు మావోయిజానికి ఆదివాసీ యువకులు విపరీతంగా ఆకర్షితులయ్యేవారు. కానీ అప్పటి పరిస్థితులు ఇప్పుడు లేవు. భూస్వాములకు వ్యతిరేకంగా వర్గపోరాటం సాగించడమే లక్ష్యంగా నక్సల్స్ సాగుతున్నప్పటికీ చత్తీస్‌గఢ్‌లో ధనిక రైతులే తప్ప భూస్వాములు ఎవరూ లేరు. ఇప్పుడు అటవీ భూముల్లోని ఖనిజాల కోసం ఆరాటం పడుతున్న కార్పొరేట్ సంస్థల పైనే ఆదివాసీలు వర్గ పోరాటం చేయాలి. లేదా కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వ యంత్రాంగంపై పోరాటం చేయాలి. కానీ ఆర్థిక బలోపేతమే ముఖ్యమనుకుంటున్న ప్రజల ఆలోచనలు ఈ పోరాటాలకు కలిసిరావడం లేదు. మావోయిస్టులతో ప్రభుత్వ చర్చల విషయం ఎన్నోసార్లు వినిపించినా, అది పెద్ద స్థాయిలో కార్యరూపం దాల్చింది మాత్రం 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో. వైఎస్ రాజశేఖర రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో ఉమ్మడి ఏపీ ప్రభుత్వం – మావోయిస్టుల మధ్య శాంతి చర్చలు జరిగాయి. 2004 అక్టోబర్ 15 నుంచి 18 వరకు చర్చలు జరిగాయి. ఈ చర్చలకు ముందే, పీపుల్స్ వార్ గ్రూపు మిగిలిన సంస్థలతో కలసి భారత కమ్యూనిస్టు పార్టీ ? మావోయిస్టుగా అవతరించింది. నల్లమల అటవీ ప్రాంతం నుంచి బయటి ప్రపంచంలోకి వచ్చిన మావోయిస్టులు, హైదరాబాద్‌లోని మంజీరా ప్రభుత్వ గెస్ట్ హౌస్‌లో బస చేశారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ భవనంలో చర్చలు జరిగాయి. ప్రభుత్వంతో పాటు విరసం నాయకులు వరవరరావు, కళ్యాణ రావు వంటి వారు ఈ చర్చలు కార్యరూపం దాల్చడానికి కృషి చేశారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎస్ఆర్ శంకరన్ వంటి వారు మధ్యవర్తిత్వంలో కీలకంగా వ్యవహరించారు. మావోయిస్టు పార్టీ తరపున రామకృష్ణ, సుధాకర్, గణేశ్, జనశక్తి నుంచి అమర్, రియాజ్ వంటి వారు ఈ చర్చల్లో పాల్గొన్నారు. ప్రభుత్వం తరపున అప్పటి హోం మంత్రి జానా రెడ్డి సహా 8 మంది బృందం చర్చల్లో పాల్గొంది. భూమి లేని వారికి భూమి పంపిణీపై ప్రధానంగా అప్పటి చర్చలు సాగాయి. చర్చలు సానుకూలంగా జరిగాయని, మళ్లీ చర్చలు జరుపుతామని మొదట్లో ప్రకటించినా, మొత్తంగా ఆ చర్చలు సఫలం కాలేదు. 2005 జనవరి 17న తాము చర్చల నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించింది మావోయిస్టు పార్టీ. 2004 ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ హయాంలో మావోయిస్టుల ఏరివేతను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎలా చురుగ్గా చేపట్టిందో, ఈ చర్చల విఫలం తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అలానే మావోయిస్టుల ఏరివేతను కొనసాగించింది తరువాత కూడా ఈ చర్చల అంశం చర్చకు వస్తూనే ఉంది. అనేకసార్లు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నుంచి, మావోయిస్టుల నుంచి కూడా శాంతి చర్చలకు సిద్ధమే అనే ప్రకటనలు ఇవ్వడం, దానికి మావోయిస్టులు షరతులు పెట్టడం సాధారణం అయింది. కొన్నిసార్లు ప్రభుత్వం తరపున వచ్చిన ప్రకటనలు మోసపూరితమైనవిగా మావోయిస్టులు ప్రకటించిన సందర్భాలున్నాయి. కానీ, ఏదీ పక్కాగా ముందుకు వెళ్లలేదు. లేఖలకే పరిమితమైంది. ఇప్పుడు తాజాగా ఈ చర్చల అంశం మరోసారి ముందుకొచ్చింది. నిషేధిత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్టులు)తో చర్చలు జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఛత్తీస్‌గఢ్ హోం మంత్రి విజయ్ శర్మ తెలిపారు. అయితే మావోయిస్టుల లేఖ ప్రామాణికతను ఇంకా ధృవీకరించాల్సి ఉందని మీడియాకు చెప్పినట్టు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం పేర్కొంది.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్క బుల్లెట్ కూడా పేల్చాలని అనుకోవడం లేదని, అందుకే పునరావాస విధానాన్ని మళ్లీ తీసుకొచ్చామని మరోసారి చెప్పదలుచుకున్నాను. చాలా మంది (నక్సల్స్) లొంగిపోయారని, వారి జీవితాలను సుస్థిరంగా ఉంచే ప్రయత్నంతో పునరావాసం కల్పిస్తున్నారని చెప్పారు. పోలీసు శిబిరాల ఏర్పాటును ఆపాలని మావోయిస్టులు కోరుతున్నారు. ప్రభుత్వం పోలీసు శిబిరాలు ఏర్పాటు చేయడం ఆపేస్తే యుద్ధాన్ని విరమిస్తామని మావోయిస్టులు చెబుతున్నారు. మీరు విరామం ఇవ్వాలనుకుంటున్న ఈ యుద్ధం లాంటి పరిస్థితి ఏమిటి? యుద్ధ వాతావరణం లేదు... మీరు (మావోయిస్టు) నిజంగా చర్చ కోరితే మేం సిద్ధంగా ఉన్నాం. చర్చల కోసం మీరు ఒక వ్యక్తిని లేదా కమిటీని పంపవచ్చు లేదా మీకు నచ్చిన ఛానల్‌ను ఎంచుకోవచ్చు" అని ఆయన అన్నారు. ప్రభుత్వ పథకాలపైనే దృష్టి పెడుతున్నారు. ఎన్నికల్లో పాల్గొంటున్నారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు గెలవడం దీనికి ఉదాహరణ. అలాగే నక్సల్స్ పేరుతో దొరికినవారందరినీ పిట్టల్లా కాల్చి చంపినంత మాత్రాన విప్లవ ఉద్యమాలు ఆగిపోవు, అన్యాయాలు, అక్రమాలు ఎక్కడ జరిగినా ఎదిరించడానికి పోరాటాలు సాగుతూనే ఉంటాయి. బాధితులు, దీనులు, అణగారిన ప్రజలు తమ తరఫున పోరాడే వారికి ఆశ్రయం కల్పిస్తూనే ఉంటారు. విప్లవ భావజాలంతో మళ్లీ మళ్లీ చైతన్యవంతులవుతూనే ఉంటారు. ఇవన్నీ క్షేత్రస్థాయిలో ప్రభుత్వం పరిశీలిస్తేనే శాంతికి మార్గం ఏర్పడుతుంది

# వాసవి మిత్ర మండలి ఆధ్వర్యంలో రెండవ విడత ఉచిత నోటు పుస్తకాల పంపిణీ



**చర్లపల్లి, జూలై 07, (తెలంగాణ దిశ)** :వాసవి మిత్ర మండలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో దాతల సహకారంతో సోమవారం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు రాత పుస్తకాలను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి మిత్ర మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఎంతో మందికి ఆదర్శంగా ఉన్నాయని అన్నారు. చదువుకునే పేద విద్యార్థులకు సహాయం చేయడం భేష్ అని అన్నారు. వాసవి మిత్రమండలి సభ్యులు మాట్లాడుతూ గతంలో కుషాయిగూడ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి మిత్ర మండలి అధ్యక్షులు పెద్ది నాగరాజ్ గుప్తా, ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్తా, కోశాధికారి రామిణి తిరుమలేష్ గుప్తా, కార్యనిర్వాక కార్యదర్శి గంప కృష్ణ గుప్తా, సహకరించిన దాతలు పెద్ది నాగరాజు గుప్తా, అమర కృష్ణ గుప్తా, అనుములు నర్సింగ్ రావు గుప్త, బచ్చు నగేష్ గుప్తా, రాయల శ్రవణ్ కుమార్ గుప్తా, రాయికంటి ముత్యాల గుప్తా, ఉప్పల శ్రీనివాస్ గుప్తా, చందా సంతోష్ గుప్తా, కూర శ్రీనివాస్ గుప్తా, ఎనిశెట్టి మురళి గుప్తా, విబివి కృష్ణ గుప్తా, వైవి యు నాగేశ్వరరావు గుప్తా, మాచర్ల హనుమంతరావు గుప్తా, లింగా రామచంద్ర గుప్తా, చంద్రగిరి తారకేశ్వర్ గుప్తా, బెల్దే భగవాన్ గుప్తా, దిడిగం కైలాసం గుప్తా, రాయల సంతోష్ గుప్తా, అర్థం శ్రీనివాస్ గుప్తా, జగ్గయ్యగారి బాలలింగం గుప్త, రాజూరి జగదీష్ గుప్తా, బిల్దే




నాగరాజు గుప్తా, సముద్రాల హరినాథ్ గుప్త, ఉపాధ్యక్షులు తాటి శ్రీనివాస్ గుప్తా, కార్యదర్శి బాచెల్లి నవీన్ గుప్తా, కార్యవర్గ సభ్యులు మిర్యాల అరుణ్ గుప్త, సభ్యులు కండే శివగుప్త, కూర శ్రీనివాస్ గుప్త, నాయకులు డప్పు గిరిబాబు, మహేష్ గౌడ్, బోడిగే రాజు, ఎనికిరాల నర్సింహా, బాలరాజు, రవి, ప్రధానోపాధ్యాయురాలు నందిని తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సీజనల్ వ్యాధులపై అవగాహన



**దమ్మాయిగూడ,జూలై 07, (తెలంగాణ దిశ)** :వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సోమవారం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని తొమ్మిదవ వార్డు పరిధిలోని భవాని నగర్ కాలనీలో ప్రజలకు డెంగ్యూ, మలేరియా సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. వన మహోత్సవంలో భాగంగా వార్డులో మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి మున్సిపల్ సిబ్బందితో కలిసి 140 మొక్కలు నాటారు. ఇంటింటికీ తడి, పొడి వ్యర్థాల వేరు చేయడంపై అవగాహన కల్పించారు. వీధి పెంపుడు కుక్కలపై ఎబిసి ప్రచారం నిర్వహించారు. రోజువారి కార్యక్రమాలతో పాటుగా వాణిజ్య లైసెన్స్ లు, భువన్ సర్వే, పబ్లిక్ టాయిలెట్ సందర్శన, భూగర్భ మురికి కాలువలో చెత్త తొలగింపు, రోడ్డుకు ఇరుపక్కలో ఉన్న చెత్తను, పొదలు తొలగింపు చేయడం జరిగింది. మెయిన్ రోడ్డు లో గుంతలు ఎక్కువగా ఉన్న చోట సీసీ మొరంతో గుంతలు పూడ్చారు. ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన, భువన్ సర్వే యాప్ లో ఆస్తులు నమోదు పరిశీలన వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈఈ ఎస్. బాల మురళి, మున్సిపల్ మేనేజర్ ఎ. వెంకటేష్, సానిటరీ ఇన్స్ పెక్టర్ కె. ప్రభు, వార్డు ఆఫీసర్స్, స్నేహ సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత



**కుత్బుల్లాపూర్, జూలై 07, (తెలంగాణ దిశ)** :ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఇంచార్జీ కోలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని డబల్ బెడ్ రూమ్స్ మూడవ బ్లాక్ వాసులు తొలి ఏకాదశి, మొహరం పండుగల సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఒకటవ బ్లాక్ అధ్యక్షులు బాల బ్రహ్మ చారీ, మూడవ బ్లాక్ అధ్యక్షులు ప్రవీణ్, ఐ మధ్, అన్వర్, సంతోష్, దుర్గ ప్రసాద్, వెంకట్రావు, డాక్టర్ రాజు, నంద కుమార్, మల్లేష్, నీలకంఠం, రాజు, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని కోరుతూ రాస్తారోకో





**కీసర, జూలై 07, (తెలంగాణ దిశ)** :నాగారం యమ్నంపేట్ రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కోరుతూ సోమవారం స్థానికులు ధర్నాకు దిగారు. ఈ రోడ్డులో సోమవారం జరిగిన ప్రమాదంలో నారపల్లికి చెందిన ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందడంతో పాటు గాయాల పాలైన మరో ఇద్దరికి న్యాయం చేయాలని కోరుతూ బిజెపి నేతలు కౌకుట్ల చంద్రారెడ్డి, బిజ్జా శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానికులు రాస్తారోకో నిర్వహించారు.
ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ రోడ్డు పనులు జరుగు తున్నందువల్ల వాహన దారులు జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. ముఖ్యంగా రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి సంవత్సరం గడుస్తుందని ఆయన తెలిపారు. ఇప్పటివరకు వివిధ సంఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఒకేసారి రాంపల్లి చౌరస్తా నుంచి యమ్నంపేట్ వరకు రోడ్డు పనులను ప్రారంభించి, మధ్యలో అక్కడక్కడా వదిలేసి ఇష్టా రాజ్యాంగా నిర్మిస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ విషయమై మాట్లాడేందుకు అధికారులను సంప్రదిస్తే సరైన స్పందన లభించడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, రోడ్డు నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# కొంపల్లి మున్సిపల్ అభివృద్ధి కోసం రూ. 12 కోట్లు కేటాయించాలి




**కుత్బుల్లాపూర్, జూలై 07, (తెలంగాణ దిశ)** :కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని కొంపల్లి మున్సిపాలిటీలో పలు అభివృద్ధికార్యక్రమాలు చేపట్టే ందుకుఅవసరమైన రూ. 12 కోట్లనిధులను విడుదల చేయాలని కోరు తూ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యేకూన శ్రీశైలం గౌడ్ సోమవా రం సిడిఎంఏ కమిషనర్ టీకే. శ్రీదేవికి సమర్పించిన వినతిప త్రంలో కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీలలో మౌలిక సదుపా యాలు లేక ఇబ్బందులు పడుతున్నామని కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్ కూన శ్రీశైలంగౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆయన వివిధ అభివృద్ధి పనుల కోసం అవసర మైన ప్రతి పాదనలు రూపొందించి ఆమెకు సమర్పించారు. ఇందుకు ఆమె సాను కూలంగా స్పందిస్తూ త్వరలోనే ఈ నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు. అదే విధంగా కొంపల్లి, దుండిగల్ మున్సిపాలిటీలతో పాటు నిజాంపేట్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా పనిచేస్తున్నారని వీరిని కట్టడి చేయాలని సిఎండిని కోరారు. ఈ విషయంపై కఠిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

## - చర్లపల్లి డివిజన్ లో డిసి జగన్ ఏఎల్‌ఓల బృందాల పని తీరు పరిశీలన

## - సీజనల్ వ్యాధులపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి





**చర్లపల్లి, జూన్ 07, (తెలంగాణ దిశ)** :మలేరియా సిబ్బంది పనితీరును సోమవారం చర్లపల్లి డివిజన్ లోని ఇండస్ట్రియల్ కాలనీలో డిసి జగన్ పరిశీలించి సీజనల్ వ్యాధులపై మలేరియా సిబ్బంది అవగాహన కల్పిస్తుంది లేనిది అడిగి తెలుసుకున్నారు. డిసి జగన్ మాట్లాడుతూ మలేరియా సిబ్బంది వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున సిబ్బంది ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ లార్వా నిల్వలను తొలగిస్తూ అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.
ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ డి. రమేష్ పాల్గొని మలేరియా సిబ్బంది వీధుల నిర్వహణపై డిసీకి వివరించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

# అనంతగిరిలో 500 ఏళ్ల నాటి శిలాశాసనాలు

**వికారాబాద్,తెలంగాణ దిశ:**

భారత దేశం అనేక సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారా లకు పుట్టినిల్లు. దేశాన్ని పాలించిన అనేక మంది రాజులు దేశ న్నత్యాన్ని చాటిచెప్పారు. అయితే వాటికి సంబంధించిన ఆనవాళు అప్పుడప్పుడు బయట పడుతున్నాయి. ఈ శాసనం స్థానిక హిందూ దేవతలను స్తుతిస్తూ, అనంతగిరి కొండపై విష్ణు ఆలయ నిర్మాణాన్ని నమోదు చేస్తుందని అధికారులు వెల్లడించారు. ఈ ఆవిష్కరణ ఆంధ్రప్రదేశ్‌లోని లంకమల రిజర్వ్ ఫారెస్ట్‌లో 800నుండి 2000 సంవత్సరాల నాటి శాసనాలు కనుగొన్న కొన్ని నెలల తర్వాత జరిగింది. ఈ సర్వేలో మెగాలిథిక్ కాలం (ఇనుప యుగం) నాటి శిలా కళాఖండాలు కూడా బయటప డ్డాయి. మూడు శిలా ఆశ్రయాలు కనుగొనబడ్డాయి, వీటిలో ఒకదానిలో జంతువులు, రేఖాగణిత నమూనాలు, మానవ బొమ్మలతో కూడిన చరిత్రపూర్వ చిత్రాలు ఉన్నాయిఈ చిత్రాలు 2500 ఃఅ నుంచి 2వ శతాబ్దం మధ్య కాలానికి చెందినవని, ఎరుపు ఓచర్, కయోలిన్, జంతువుల కొవ్వు, పిండిచేసిన ఎముకల వంటి సహజ పదార్థాలతో రూపొందినవని తెలిపారు.

# నేడు కుషాయిగూడ పిహెచ్ సీ లో బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ మిషన్ ప్రారంభం

**కుషాయిగూడ, జూలై 07, (తెలంగాణ దిశ) :**
కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(జమ్మిగడ్డ)లో మంగళవారం ఉదయం 10 గంటలకు బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ మిషన్ ను మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ సి. ఉమాగౌరీ చేతుల మీదుగా ప్రారంభించారు. మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసి) వారు పిహెచ్ సీకి స్క్రీనింగ్ మిషన్ ను అందజేస్తున్నారు. మహిళలకు



ప్రాథమిక స్థాయిలో ఉన్న బ్రెస్ట్ క్యాన్సర్ ను గుర్తించే మిషన్ ను అంద జేయడం వల్ల మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పిహెచ్ సీ ఇంచార్జీ డాక్టర్ రమాదేవి తెలిపారు.

# ఏపీలో బ్రాండెడ్ మద్యం మనకు తగ్గిన ఆదాయం

**కోదాడ,తెలంగాణ దిశ:**ఏపీలో కొలువు తీరిన కూటమి ప్రభుత్వం, పాత మద్యం విధానానికి స్వస్తి చెప్పి, 2019కు ముందు ఉన్న టెండర్ల పాలసీని తీసుకొచ్చింది. అంతేగాక గత ప్రభు త్వ హయాంలో ఉన్న మద్యం బ్రాండ్ల స్థానంలో కొత్త బ్రాండ్లను తీసుకువచ్చి, వారం రోజుల నుంచి విక్రయా లు ప్రారంభించింది. ఆ ప్రభావం మన రాష్ట్ర సరిహద్దులో ఉన్న మద్యం దుకాణాల్లో విక్రయాలపై పడింది. ఫలితంగా ఇక్కడ ఆదాయం తగ్గింది. ఏపీలో గత ప్రభుత్వ హయాంలో పేరున్న మద్యం బ్రాం డ్లు దొరికేవు కావు. దీంతో ఏపీ సరిహద్దులో ఉన్న గ్రామాలకు చెందిన మద్యం ప్రియులు తెలంగాణ సరిహద్దులోని గ్రామాలకు వచ్చి బ్రాండెడ్ మద్యం తాగి వెళ్లేవారు. దీంతో ఇక్కడి వైన్స్ దుకాణదారులు బ్రాండెడ్ మద్యం (రాయల్ చాలెంజ్ విస్కీ, కింగ్ ఫిషర్ బీర్ల లాంటివి) విక్రయించి ఆదాయం గడించేవారు. సరిహద్దులో ఉన్న ఒక్కో మద్యం దుకాణంలో ఏపీ ప్రజల కారణంగా నిత్యం రూ. 1.50లక్ష నుంచి రూ. 2లక్షల వరకు విక్రయాలు జరిగేవి. దుకాణాలకు ఇచ్చిన లక్ష్యం లోపు వైన్స్ దుకాణాలు విక్రయాలు చేస్తే ప్రభుత్వానికి ఆయా విక్రయాల్లో 50శాతం, లక్ష్యానికి మించి విక్రయాలు చేస్తే 70శాతం ఆదాయం వచ్చింది. ఏపీలో ప్రభుత్వం మారడం, నూతన మద్యం పాలసీకి మొగ్గు చూపడం, ఇప్పటి వరకు ఉన్న ప్రభుత్వ దుకాణాలకు బదులు టెండర్లు పిలిచి ప్రైవేట్ వ్యక్తులకు మద్యం దుకాణాలు అప్పగించింది. అంతేగాక బ్రాండెడ్ మద్యంను అందుబాటులోకి తెచ్చింది. దీంతో తెలంగాణ సరిహద్దు ప్రాంతంలోని భద్రాచలం, సత్తుపల్లి, అశ్వారావుపేట, మధిర, కోదాడ, హుజుర్‌నగర్, మిర్యాలగూడ, సాగర్ నియోజకవర్గాలతోపాటు, కర్ణాటక రాష్ట్రం సరిహద్దులో ఉన్న మన రాష్ట్ర మద్యం దుకాణాల్లో విక్రయాలు పడిపోయాయి. కోదాడ, హుజుర్‌నగర్ నియోజకవర్గాల్లో రాష్ట్ర సరిహద్దులో 12 వైన్స్ దుకాణాలు ఉన్నాయి. ఒక్కో దుకాణంలో రోజుకు రూ1.50లక్ష నుంచి రూ. 2లక్షల వరకు ఏపీ మద్యం ప్రియులకు బ్రాండెడ్ మద్యాన్ని విక్రయించేవారు. ఆ లెక్కన రోజుకు రూ. 24లక్షలు, నెలకు రూ. 7.20కోట్ల విక్రయాలు ఏపీ మద్యం ప్రియుల కారణంగా ఇక్కడి దుకాణాల్లో జరిగేవి. ప్రస్తుతం ఆ మొత్తం విక్రయాలు తగ్గాయి. సరిహద్దులో ఉన్న దుకాణాల్లో విక్రయాలు తగ్గడంతో ప్రభుత్వానికి సైతం సుమారు రూ. 1,000కోట్ల మేర ఆదాయం తగ్గినట్టే. ప్రస్తుతం తెలంగాణ కంటే ఏపీ రాష్ట్రంలో మద్యం ధరలు అధికంగా ఉన్నాయి. మన రాష్ట్రంలో రాయల్ చాలెంజ్ క్వార్టర్ రూ. 210, ఫుల్ బాటిల్ రూ. 840 ఉంటే, ఏపీ రాష్ట్రంలో క్వార్టర్ రూ. 230, ఫుల్ బాటిల్ రూ. 920గా ఉంది. క్వార్టర్‌పై రూ. 20, ఫుల్ బాటిల్‌పై రూ. 80 అదనపు ధర ఉంది. ధరలో స్వల్ప మార్పే ఉండటంతో, ఏపీకి చెందిన మద్యం ప్రియులు తెలంగాణకు వచ్చేందుకు గతంలా



అంతగా ఇష్టపడటం లేదు. దీంతో ఇక్కడ విక్రయాలు తగ్గుముఖం పట్టాయి. కోదాడలో ఓ వైన్స్ దుకాణదారుడు ఏపీలో నూతన మద్యం పాలసీ అమలులోకి రాకముందు రోజుకు రూ. 7లక్షల విలువైన మద్యం విక్రయించేవారు. పాలసీ వచ్చాక రూ. 5లక్షల విలువైన మద్యం విక్రయిస్తున్నారు. అంటే రోజుకు రూ. 2లక్షల మేర విక్రయాలు తగ్గాయి.

## ప్రతిపక్షాలను ఢీ కొనేందుకు పక్కా ప్లాన్!

**వరంగల్,తెలంగాణ దిశ:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు పది నెలలు కావొస్తుంది. రైతు రుణమాఫీ నుంచి మూసీ సుందరీకరణ వరకు ప్రతీ అంశంపై అపోజిషన్ నుంచి ప్రెజర్ ఎదుర్కోటోంది అధికార పార్టీ. ఈ అంశాలపై జనంలో కూడా తీవ్ర చర్చనీయాంశం అవుతుండటంతో కాంగ్రెస్ పార్టీ అలర్ట్ అయింది. విపక్షాల విమర్శలను తిప్పికొట్టకపోతే జనం నుంచి మరింత వ్యతిరేకత వ్యక్తం అవుతుందని.. దీన్ని సాధ్యమైనంత త్వరగా యాక్షన్‌కు రియాక్షన్ ఉండాలని భావిస్తోంది. అందుకోసమే ఈ మధ్య కాంగ్రెస్ శాసనసభాపక్షంసమావేశం ఏర్పాటు చేసింది. కొత్త పీసీసీ చీఫ్‌కు సన్మానం పేరుతో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపైనే చర్చించారు. ప్రభుత్వంలో భాగస్వామ్యమైన కార్పొరేషన్ ఛైర్మన్లతో పీసీసీచీఫ్ సుదీర్ఘంగా భేటీ అయ్యారు. ఇప్పటి దాకా ఓలెక్క. ఇప్పటి నుంచిమరో లెక్క అంటోంది తెలంగాణ కాంగ్రెస్. అంటే పద్దాం.. అపోజిషన్‌కదాఅని వదిలేశాం. ఇకకథ వేరే ఉంటదని చెప్తోంది. ప్రతిపక్షాల మాటకు ధీటుగా జవాబు ఇస్తామంటోంది. విపక్షాల విమర్శలను ఎలా తిప్పికొట్టాలనే దానిపై మేథోమథనం చేస్తోంది.

# చెత్త కుండీని తలపిస్తున్న కాలనీలోని ప్లాటు..



- ఫిర్యాదు చేసినా పట్టించుకోని శానిటేషన్ సిబ్బంది..
- నెల రోజులకు ఒకసారైనా పారిశుధ్యం పట్టించుకోని సిబ్బంది
- చెత్తాచెదారంతో నిండిపోయిన జర్నలిస్టు కాలనీ...

**దమ్మాయిగూడ, జూలై 07, (తెలంగాణ దిశ):** కాలనీలో ఖాళీ ప్లాటు చెత్త కుండీని తలపిస్తుంది. నిత్యం చుట్టు పక్కల ప్రజలు ఖాళీ ప్లాట్ లో చెత్త, చెట్ల కొమ్మలు వేయడం వల్ల స్థానికులకు ఇబ్బందిగా తయారైంది. చెత్త చెట్ల కొమ్మలు తొలగించాలని దమ్మాయిగూడ మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా లాభం లేకుండా పోతున్నది స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెట్ల కొమ్మలు చెత్త కారణంగా కుక్కలకు నివాసంగా మారింది. దీనికి తోడు పాములు వస్తుండడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. జర్నలిస్టు కాలనీలోని రెండు రోడ్లకు మధ్యలో ఉన్న ఖాళీ ప్లాటులో చుట్టుపక్కల వారు చెత్తాచెదారంతో పాటు చెట్ల కొమ్ములు వేస్తున్నారు. చెట్ల కొమ్మలు రోడ్లపైకి రావడంతో రాకపోకలకు సైతం ఇబ్బంది కలుగుతుంది. స్థానిక మాజీ వార్డు సభ్యుడు ఈ విషయాన్ని మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ స్పందించడం లేదని సమాచారం. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్థానికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని చెత్తను చెట్లపొమ్మలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.



# అడుగంటిన భూగర్భజలాలు



**యాదాద్రి,తెలంగాణ దిశ:**జిల్లాలో వానాకాలంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. భారీ వానలు లేక చెరువులు, కుంటలు పూర్తిస్థాయిలో నిండలేదు. భూగర్భజల నీటిమట్టం మరింత దిగువకు పడిపోయాయి. అంతేగాక వానాకాలం సీజన్‌లో అంచనాల మేరకు పంటల సాగు నమోదు కాలేదు. పరిస్థితి ఇలాగే ఉంటే వచ్చే యాసంగిలో పంటల సాగు కష్టతరమని రైతులు పేర్కొంటున్నారు. జిల్లాలో ఈ నెల నాటికి 545.5మి.మీ సాధారణ వర్షపాతం నమోదు కావాల్సి ఉంది. కాగా, ఇప్పటి వరకు 631.1మి.మీ వర్షపాతం నమోదైంది. అంటే 85.6మి.మీ అధిక వర్షపాతం నమోదైనా దీన్ని సాధారణ వర్షపాతంగానే పరిగణిస్తారు. అయితే జిల్లాలో ఆగస్టు నెల వరకు గుండాలు, చౌటుప్పల్, నారాయణపూర్, ఆత్మకూర్(ఎం), యాదగిరిగుట్ట తదితర మండలాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైంది. ఇటీవల కురిసిన వర్షాలతో గుండాల, మోత్కూరు, చౌటుప్పల్, నారాయణపూర్, రాజపేట, ఆలేరు, మోటకొండూరు, యాదగిరిగుట్ట, భువనగిరి, బీబీనగర్ మండలాల్లో సాధారణ వర్షపాతానికి చేరుకుంది. అయినా భారీ వర్షాలు లేక జిల్లా వ్యాప్తంగా చెరువులు, కుంటల్లోకి పెద్దగా నీరు చేరలేదు. దీంతో భూగర్భజలాలలు అడుగంటాయి. గత ఏడాదితో పోలిస్తే ఈ సారి భూగర్భ నీటిమట్టం మరింత దిగువకు పడిపోయింది. గత ఏడాది సెప్టెంబరులో 4.25మీటర్ల లోతులో భూగర్భ నీటిమట్టం ఉండగా, ఈసారి 8.87మీటర్ల లోతుకు పడిపోయింది. గత ఏడాది కంటే అదనంగా 4.62మీటర్ల లోతుకు నీటిమట్టం పడిపోయింది. జిల్లాలో అత్యధికంగా నారాయణపూర్ మండలంలో గత ఏడాదితో పోలిస్తే 12.82మీటర్ల లోతుకు నీటిమట్టం చేరింది. జిల్లాలో అధిక శాతం మంది రైతులు బోరుబావులపైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. అయితే భూగర్భజలాలు అడుగంటడంతో వ్యవసాయ బోరుబావులు ఎండుముఖం పడతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. వానాకాలం సీజన్‌లో సాధారణ వర్షపాతం 545.5మి.మీకు ఇప్పటివరకు 631.1మి.మీ వర్షపాతం మాత్రమే నమోదైంది. ఇది సాధారణ వర్షపాతం. జిల్లాలో 17 మండలాలకు తొమ్మి ది మండలాల్లో సాధారణ, మరో 8 మండలాల్లో సాధారణం కంటే తక్కువగా వర్షపాతం నమోదైంది. జిల్లావ్యాప్తంగా చిరుజల్లులతో పాటు ఓ మోస్తరు వర్షాలే తప్ప భారీ వర్షాలు లేవు. గత ఏడాది జూలైలో భారీవర్షాలు కురవడంతో చెరువులన్నీ కళకళలాడాయి. ఈ చెరువుల కింద ఉన్న పొలాల్లో రైతులు బోరుబావులను వేసుకున్నారు. అయితే ప్రస్తుతం చెరువుల్లో నీరు లేక భూగర్భజలాలు ఇంకిపోవడంతో యా సంగిలో పంటలు సాగుచేయలేని పరిస్థితిని రైతులు ఎదుర్కొనే అవకాశం ఉంది. జిల్లాలో వానాకాలంలో ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడంతో చెరువులు, కుంటలు పూర్తిస్థాయిలో నిండలేదు. జిల్లాలో మొత్తం 803 చెరువులు ఉన్నాయి. అందులో 0–25శాతం మేర నిండిన చెరువులు 319 ఉన్నాయి. 25–50శాతం మేర నిండినవి 198 చెరువులు, 50–75శాతం నిండిన చెరువులు 111 వరకు, 75–100 శాతం నిండిన చెరువులు 98 ఉన్నాయి. ఇక పూర్తిస్థాయిలో నిండి అలుగు పోసిన చెరువులు కేవలం 77 మాత్రమే ఉన్నాయి.

# అడుగడుగునా గుంతలతో అవస్థల ప్రయాణం..!

**మంథని,తెలంగాణ దిశ:** అసలే ఇరుకు.. ఆపై గుంతలు.. మధ్యలో దారిపైకి చేరుతున్న వరద.. వెరసి రెండు కిలోమీటర్ల దూరం ప్రయాణానికి 20 నిమిషాల సమయం పడుతోంది. మంథని మండలం సూరయ్యపల్లి నుంచి రచ్చపల్లి పునరావాస కాలనీ వరకు రహదారి పూర్తిగా అధ్వానంగా మారింది. ఈ మార్గంలో రాకపోకలు సాగించాలంటేనే వాహన చోదకులు హడలిపోతున్నారు. వాహనాలు గుంతల్లో పడి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. పది రోజుల్లో గుంతలు పూడ్చివేస్తామని సింగరేణి జీఎం హామీ ఇచ్చి 20 రోజులవుతున్నా అమలుకు నోచుకోలేదు. సింగరేణి సంస్థ పదేళ్ల కిందట మంథని మండలం బిట్టుపల్లి శివారులో అసైన్డ్ భూమిని సేకరించింది. రచ్చపల్లి, అక్కెపల్లి, లద్నాపూర్ గ్రామాల ప్రజలు నిర్వాసితులుగా మారగా రచ్చపల్లి పునరావాస కాలనీ పేరిట ఇళ్లు నిర్మించి, వసతులు కల్పించింది. సూరయ్యపల్లి నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న కాలనీ వరకు గతంలో మట్టి రోడ్డు ఉండేది. పునరావాసకాలనీ నిర్మాణ సమయంలో రూ. 2 కోట్లతో ఒక వరుస తారు నిర్మించారు. మంథని మండలం బిట్టుపల్లి, ధర్మారం, గోపాల్‌పూర్, చిన్నఓదాల, ముత్తారం మండలం సీతంపల్లి, ఖమ్మంపల్లి, జిల్లెల్లపల్లి గ్రామాల ప్రజలు ఈ మార్గంలోనే రాకపోకలు సాగిస్తారు. పునరావాస కాలనీ నిర్మాణానికి ముందు నిత్యం 20 వాహనాలు నడిచేవి. ఏడాది కిందట ఖమ్మంపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా తాడిచెర్ల మధ్య మానేరుపై వంతెన



అందుబాటులోకి రావడంతో నిత్యం వందలాది వాహనాలు నడుస్తున్నాయి. ఈ మార్గంలో జనగలంత వాగు కాలువ నీటితో పాటు బిట్టుపల్లి పెద్దచెరువు మత్తడి నీరు రహదారిపై ప్రవహిస్తుండటంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. అసలే ఒక వరుస రహదారి కాగా పలు చోట్ల మలుపులు ప్రమాదకరంగా మారాయి. కాజ్‌వే వద్ద వంతెన నిర్మాణంతో పాటు రహదారిని రెండు వరుసలుగా నిర్మించాల్సి ఉంది. సింగరేణి భూ నిర్వాసితుల కోసం సంస్థ యాజమాన్యం ఈ రహదారిని నిర్మించింది. పంచాయతీరాజ్ లేదా ఆర్‌అండ్‌బీ శాఖకు అప్పగించకపోవడంతో రహదారి అభివృద్ధికి నిధులు మంజూరు కావడం లేదు.

# తీరనున్న దత్తాత్రేయ స్వామి భక్తుల ఇబ్బందులు



**బోయినపల్లి,తెలంగాణ దిశ:**రాజరాజేశ్వర (మధ్యమానేరు) జలాశయం బ్యాక్ వాటర్‌లో దత్తాత్రేయ స్వామి గుట్ట చుట్టూ పచ్చదనం సంతరించుకొని ద్వీపంలా చూపరులను ఆకట్టుకుంటుంది. అయితే గుట్టపైకి వెళ్లడానికి భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ బోటు ఏర్పాటు చేయడంతో ఇబ్బందులు తీరనున్నాయి. బోయినపల్లి మండలం వరదవెల్లి గ్రామం రాజరాజేశ్వర జలాశయ నిర్మాణంలో ముంపునకు గురైంది. గ్రామంలోని గుట్టపై దత్తాత్రేయస్వామి ఆలయం ఉంది. జలాశయంలో ముంపునకు గురికాక ముందు రోజూ ఆలయంలో నిత్య పూజలు, అభిషేకాలు నిర్వహించేవారు. ప్రతి పౌర్ణమి రోజు సామూహిక సత్యదత్త వ్రతాలు భక్తులు ఆచరించేవారు. ఏటా డిసెంబరులో మూడు రోజులు జయంత్యుత్సవాలు వైభవంగా జరుగుతుండేవి. జలాశయంలో నీటి నిల్వతో నిర్వాసితులకు తమకు కేటాయించిన ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి తరలి వెళ్లారు. గుట్ట చుట్టూ బ్యాక్‌వాటర్ చేరింది. దీంతో గుట్టపై నిత్య పూజలు, అభిషేకాలు నిలిచిపోయాయి. జయంత్యుత్సవాల సందర్భంగా పర్యాటకశాఖ నుంచి బోట్లు తెప్పించడంతో అర్చకులు గుట్టపైకి మూడు రోజులు వెళ్లి పూజలు నిర్వహించగా, భక్తులు వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. గత ఏడాది జరిగిన జయంత్యుత్సవాల సందర్భంగా స్వామివారిని ఎంపీ హోదాలో ప్రస్తుత కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల ఇబ్బందులను ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు ఆయనకు వివరించారు. శాశ్వతంగా బోటు ఏర్పాటు కోసం నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈమేరకు ఎంపీ నిధులు రూ. 10.68 లక్షలు కేటాయించారు. దీంతో హైదరాబాద్‌లో బోటు తయారు చేయించి తీసుకొచ్చారు. త్వరలోనే కేంద్ర మంత్రి చేతుల మీదుగా బోటు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

## 12 ఏళ్లుగా నిరుపయోగంగా..

# నిర్మించి వదిలేసిన స్త్రీ శక్తి భవనం

**కోరుట్ల,తెలంగాణ దిశ:**కోరుట్ల మండల కేంద్రంలో నిర్మించిన స్త్రీశక్తి భవనం ప్రారంభించక పోవడంతో నిరుపయోగంగా మారింది. తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(టీ–సెర్ప్) కోరుట్ల మండల కార్యాలయాన్ని ఆదర్శనగర్‌లో 2010లో చిన్న భవనంలో ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం 986 మహిళా సంఘాలు, మొత్తం 10,160 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. పాత భవనం సరిపోకపోవడంతో కార్యాలయ ఉద్యోగులు, మహిళలు చాలా ఏళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 2012లో అప్పటి ప్రభుత్వం మండలానికి ఒక అధునాతన స్త్రీ శక్తి భవనం నిర్మించాలని నిర్ణయించింది. ఇందుకోసం రూ. 25 లక్షలను మంజూరు చేసింది. ఈ నిధులతో మండల పరిషత్ కార్యాలయం వెనకాలున్న ఖాళీ స్థలంలో నూతన భవన నిర్మాణం ప్రారంభించారు. నిధులు సరిపోకపోవడంతో 2016లో మరో రూ. 7 లక్షలను కేటాయించారు. మొత్తం రూ. 32 లక్షల నిధులు వెచ్చించి స్త్రీ శక్తి భవనం నిర్మించారు. భవన నిర్మాణ పనులు సకాలంలో పూర్తిచేయక పోవడంతో ఏళ్లతరబడి తీవ్ర జాప్యం చేస్తున్నారు.



భవనం ఖాళీగా ఉండడంతో తహసీల్దార్ కార్యాలయ ఎన్నికల సామగ్రి, ఇతర పరికరాలతో నింపేశారు. ఓ గదిలో అంతర్జాల యంత్రాలను ఉంచారు. మహిళా సంఘాల సభ్యుల కోసం లక్షలు వెచ్చించి నిర్మించిన భవనం వినియోగంలోకి తేకపోవడం ఇతర శాఖలకు అప్పగించడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# రహదారులపై వరి కుప్పలు ప్రమాదాలకు నిలయాలు

**సిరిసిల్ల,తెలంగాణ దిశ:**బాహ్యవలయ రహదారిపై ఆరబోసిన ధాన్యం పంట ఉత్పత్తులు ఆరబెట్టేందుకు కల్లాలు, కొనుగోలు కేంద్రాలు లేక ఏటా వానాకాలం, యాసంగి సీజన్లలో కర్షకులకు కష్టాలు తప్పడం లేదు. గత్యంతరం లేక రహదారులపైనే ధాన్యాన్ని ఆరబెడుతున్నారు. దీంతో వాహన చోదకులు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. సిరిసిల్ల పురపాలిక పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు స్థలాలు లేక విక్రయాలు పూర్తయ్యేవరకు రహదారిపైన ఆరబెడుతూ అవస్థలు పడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఒక్కొక్కటిగా ప్రారంభమవుతున్నాయి. గ్రామాల్లోనూ వరికోతలు ఊపందుకున్నాయి. సిరిసిల్ల పురపాలికలో రగుడు, చంద్రంపేట, ముష్టిపల్లి, చిన్నబోనాల, పెద్దబోనాల, పెద్దూరు, సర్దాపూర్‌లో విస్తారంగా వరిసాగైంది. ఇక్కడ మెప్మా, పీఏసీఎస్‌ల ఆధ్వర్యంలో ఆరు ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహిస్తారు. కోతలు ప్రారంభమవడంతో రైతులు సిరిసిల్ల–కామారెడ్డి రెండో బాహ్యవలయ రహదారిపై ధాన్యాన్ని ఆరబెడుతున్నారు. ఇక్కడ ప్రతి సీజన్‌లో ఈ కేంద్రాల్లో 54 వేల క్వింటాళ్ల ధాన్యాన్ని రైతులు విక్రయిస్తారు. వరి కోతలు పూర్తయ్యాక రైతులు ధాన్యాన్ని తీసుకొచ్చి బాహ్యవలయ రహదారిపైకి తీసుకొస్తున్నారు. ధాన్యం ఆరబోతకు కల్లాలు లేకపోవడంతో రహదారినే కొనుగోలు కేంద్రాలుగా వాడుతున్నారు. ఈ సీజన్‌లో ఇప్పటికీ ఇంకా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదు. కొనుగోలు కేంద్రాలకు స్థలాలు లేక.. ధాన్యం ఆరబోత ఇబ్బందులతో



ఆయా గ్రామాల్లో చాలా మంది రైతులు ఇప్పటికే రైస్‌మిల్లులకు విక్రయిస్తున్నారు. క్వింటా సాధారణ రకం ధాన్యానికి రూ. 2,300, ఏ గ్రేడు రకానికి రూ. 2,320 మద్దతు ధర ఉంది. సన్నధాన్యానికి రూ. 500 బోనస్ కలుపుకొని రూ. 2,820 ధర లభిస్తుంది. కానీ రైతులు క్వింటా రూ. 1900లకు విక్రయించి నష్టపోతున్నారు. సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ సర్దాపూర్‌లో ఉంది. ఇక్కడ ఇరవై వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న గోదాంలు ఉన్నాయి. పంట ఉత్పత్తుల విక్రయాలకు ప్రత్యేకంగా షెడ్లు కూడా ఉన్నాయి. పెద్దూరు, సర్దాపూర్ గ్రామాలకు మాత్రమే దగ్గరగా ఉంటుంది. మిగతా గ్రామాలకు చాలా దూరంగా ఉంటుంది.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతం దిశగా అడుగులు



**జ్యోతినగర్,తెలంగాణ దిశ:**ప్రభుత్వ పాఠశాలల బలోపేతం దిశగా అడుగులు పడుతు న్నాయి. బోధనలో ప్రమాణాలు పెంచేందుకు ఖాళీలను భర్తీ చేస్తున్నారు. ఉన్నత పాఠశాలల్లో విషయ నిపుణుల కొరత లేకుండా, ఏకోపాధ్యాయ పాఠశాలలు మూతపడకుండా సర్దుబాటు ప్రక్రియ పూర్తి చేశారు. పర్యవేక్షణకు నోడల్ అధికారులను నియమించారు. ఖాళీగా ఉన్న పోస్టులు ఇటీవల భర్తీ కావడంతో సర్కారు బడుల్లో ఉపాధ్యాయుల కొరత తీరనుంది. పాఠశాల విద్యలో కీలకమైన ఎంఈవో పోస్టులు ఖాళీగా ఉండటం బోధనపై ప్రభావం చూపుతోంది. గతంలో ఒక్కో ఎంఈవో మూడు నుంచి నాలుగు మండలాల బాధ్యతలు చూసేవారు. ఏళ్లుగా రెగ్యులర్ అధికారుల నియామ కం లేక సీనియర్ ప్రధానోపాధ్యాయులు ఇన్‌ఛార్జులుగా వ్యవహరించారు. జిల్లాలో 14మండలాలకు కలిపి అయిదుగురు ఎంఈవోలు మాత్రమే పని చేశారు. ప్రస్తుతం అన్ని మండలాల్లో సీనియర్ ప్రధానోపాధ్యాయుడికి నోడల్ అధికారిగా బాధ్యతలు అప్పగించారు. జిల్లాలోని వివిధ కేటగిరీల్లో 93 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండగా తాజా నియామకాల్లో 73 మంది చేరారు. ఆంగ్లం, గణితం, సామాన్యశాస్త్రం వంటి ప్రధాన విషయా లకు సంబంధించి స్కూల్‌అసిస్టెంట్ పోస్టులు భర్తీ అయ్యాయి. కొన్ని పాఠశాలలకు కొత్తగా పోస్టులు మంజూరు చేసి ఉపాధ్యాయులను కేటాయించారు. జిల్లాలో మొత్తం 516 ప్రభుత్వ పాఠశాలలుండగా 28 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు.

## భారత్‌ను రష్యాతో పోలుస్తూ అక్కసు వెళ్లగక్కిన కెనడా



భారత్– కెనడా మధ్య దౌత్యవిబేధాలు కొనసాగుతూనే ఉన్నాయి. భారత దౌత్యవేత్తలపై విమర్శలు చేయడాన్ని మాత్రం కెనడా మర్చిపో వట్లేదు. ఇకపోతే, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో మాటల్నే విదేశాం గమంత్రి మెలానీ జోలీకూడా ప్రస్తావించారు. కెనడాలో మిగిలిన దౌత్యవేత్తలపై నిఘా ఉంచామంటూ భారత్‌పై విమర్శల ప్రక్రియను కొనసాగించారు. అంతటితో ఆగకుండా భారత్‌ను రష్యాతో పోలుస్తూ అక్కసు వెళ్లగక్కారు. వియన్నా కన్వెన్షన్ ఒప్పంద ఉల్లంఘనకు పాల్పడితే సహించేది లేదని మెలానీ వ్యాఖ్యానించారు. మెలానీ జోలీ మాట్లాడు తూ.. "కెనడా దేశ చరిత్రలో ఎప్పుడూ ఇలాంటి ఘటనలు చూడలేదు. మన దేశ గడ్డపై విదేశీ అణచివేత జరగదు. ఐరోపాలో ఇలాంటి ఘటనలు చూశాం.. జర్మనీ , బ్రిటన్ విషయంలో రష్యా విదేశీ జోక్యా నికి పాల్పడింది. మేం ఈ విషయంలో చాలా దృఢంగా ఉన్నాం" అని వెల్లడించారు. కాగా, ఖలిస్థానీ వేర్పాటువాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసులో అనుమానితుల జాబితాలో భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మ పేరును కెనడా సర్కార్ చేర్చింది. అతడ్ని విచారించాల్సి ఉందని భారత విదేశాంగ శాఖకు కెనడా సందేశం చేసింది. ఇక, దీనిపై భారత్ తీవ్రంగా మండిపడింది. నిరసనగా ఆరుగురు కెనడా దౌత్యవేత్తలను బహిష్కరించింది.

## ఇజ్రాయెల్ దాడిలో కుటుంబం మొత్తాన్ని పోగొట్టుకున్నాడు..
# అయినా అతడి ఎటాక్ స్టైలే వేరు


అది 2007 సంవత్సరం. పాలస్తీనాపై ఇజ్రాయెల్ భీకర దాడులు చేస్తోంది. అలా ఇజ్రాయెల్ బలగాలు చేసిన బాంబు దాడుల్లో అప్పటికే దాదాపు 4 వేల మందికిపైగా జనం చనిపోయారు. ఆనాటి ఇజ్రాయెల్ దాడుల్లో పాలస్తీనాకు చెందిన ఒక కుటుంబం మొత్తం ప్రాణాలు కోల్పోయింది. కానీ ఆ కుటుంబంలో ఒక్కరు మాత్రం ప్రాణాలతో బతికిబయటపడ్డారు. ఆయనే ఖలీల్ అల్ హయ. ఇప్పుడు ఇక్కడ మనం చూస్తున్న వ్యక్తే ఆ ఖలీల్ అల్ హయ. పాలస్తీనాతో పాటు హమాస్ ఆయన్ని సింపుల్‌గా ఖలీల్ హయ అని పిలుచుకుంటుంది. హమాస్ ఉగ్రవాద సంస్థ చీఫ్ యాహ్యా సిన్వార్ మృతి చెందిన తరువాత ఇప్పుడు అతడే హమాస్ సంస్థకు కొత్త చీఫ్ అయ్యారు. పాలస్తీనాలో పాలు తాగే పిల్లల నుండి కురు వృద్ధులదాకా ఇజ్రాయెల్ అంటే నరనరాన ఆగ్రహావేశాలు నింపుకుని ఉంటారు. కొంచెం వయసొచ్చిందంటే చాలు.. చేతికి ఒక తుపాకీ ఇస్తే ఇజ్రాయెల్‌పై యుద్ధానికి వెళ్లడానికే సిద్ధంగా ఉంటారు. కానీ ఇజ్రాయెల్ జరిపిన బాంబు దాడిలో ఖలీల్ హయ తన కుటుంబం మొత్తాన్ని పొట్టనపెట్టుకున్నప్పటికీ.. అతడి వైఖరి మాత్రం మిగతా వారి కంటే కొంత భిన్నంగా ఉంటుంది. ఎందుకంటే.. హమాస్‌లో మిగతా కమాండర్స్ అందరూ ఇజ్రాయెల్‌తో యుద్ధానికి కాలు దువ్వుతున్న సమయంలోనూ.. హమాస్ తరపున కాల్పుల విరమణ ఒప్పందానికి చొరవ తీసుకున్న ఏకైక వ్యక్తి ఖలీల్. 2014 లో హమాస్ – ఇజ్రాయెల్ మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంలో అతడి పాత్రే కీలకం. ఆవేశంతో ఊగిపోయే రకం కాకుండా ప్రాక్టికల్‌గా ఆలోచించి నిర్ణయాలు తీసుకునే మనిషిగా ఖలీల్‌కి పేరుంది. దౌత్యపరమైన సంప్రదింపుల్లో ఖలీల్ దిట్ట అని అంటుంటారు. అవసరమైతే, అంతర్జాతీయ స్థాయిలో ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య మధ్యవర్తిత్వం చేసేవారితోనూ సత్సంబంధాలున్న వ్యక్తిగా ఖలీల్ పేరు చెబుతుంటారు. అందుకే ఒకవేళ ఇజ్రాయెల్‌తో మళ్లీ కాల్పుల విరమణ ఒప్పందానికి రావాలన్నా.. లేదంటే రెండు దేశాల మధ్య శాంతిస్థాపన దిశగా ఏదైనా ముందడుగు వేయాలన్నా, అందుకు ఖలీల్ కరెక్ట్ పర్సన్ అనే అభిప్రాయం వ్యక్తమైంది. కాకపోతే ఖలీల్ కూడా హమాస్ చీఫ్‌గా వచ్చీ రావడంతోనే హమాస్ వైఖరేంటో గట్టిగానే బల్లగుద్దీ మరీ చెప్పారు. ఇజ్రాయెల్ తమ డిమాండ్లను ఒప్పుకునే వరకు తమ వద్ద బందీలుగా ఉన్న ఇజ్రాయెల్ వాసులను విడిచిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఒక్క ముక్కలో చెప్పాలంటే, ఇజ్రాయెల్ తీరు మారనంతవరకు ఈ యుద్ధం ఇలాగే కొనసాగుతుందని ఖలీల్ తేల్చిచెప్పేశారు. ఇప్పటివరకు హమాస్‌ని ముందుండి నడిపించిన యాహ్యా సిన్వార్ ఇజ్రాయెల్ చేతిలో హతమవడంతో అతడి స్థానంలోకి ఈ ఖలీల్ హయ వచ్చారు. హమాస్ చీఫ్‌గా బాధ్యతలు తీసుకున్న తరువాత ఖలీల్ అల్ హయ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇజ్రాయెల్ చేతిలో హత్యకు గురైన యాహ్యా సిన్వార్‌ని ఖలీల్ అమరవీరుడితో పోల్చారు. సిన్వార్ తన జీవితం మొత్తాన్ని పాలస్తీనా స్వేచ్ఛ కోసమే త్యాగం చేశారని గుర్తుచేసుకున్నారు. ఆయన తన తుదిశ్వాస వరకు దేశం కోసమే పోరాడారని తెలిపారు. పాలస్తినా గడ్డ కోసం పోరాడిన సిన్వార్, భవిష్యత్ తరాలకు ఆదర్శంగా, ఎప్పటికీ అమరుడిగా నిలిచిపోతాడన్నారు. సిన్వార్ గురించి ఖలీల్ తన సందేశాన్ని చదువుతూ.. యువకుడిగా ఉన్నప్పటి నుండే సిన్వార్ తుపాకీ పట్టుకున్నారన్నారు. ఇజ్రాయెల్‌పై దాడి కేసులో ఆ దేశం అతడిని అరెస్ట్ చేసి జైల్లో పెట్టింది. ఇజ్రాయెల్ జైల్లో ఉన్నప్పుడు కూడా యాహ్యా సిన్వార్ తన పోరాటాన్ని ఆపలేదని ఖలీల్ గుర్తుచేసుకున్నారు. ఇజ్రాయెల్ జైలు నుండి విడుదలయ్యాక మరింత చురుకుగా పనిచేశారని పాలస్తీనాకు సిన్వార్ చేసిన సేవలను స్మరించుకున్నారు. జెరుసలేం రాజధానిగా పాలస్తీనా దేశం తమ భూభాగాన్ని స్వాధీనం చేసుకునే వరకు హమాస్ పోరాటం ఆగదని, అప్పటివరకు ఇజ్రాయెల్ నుండి తీసుకొచ్చిన బందీలను విడిచిపెట్టే ప్రసక్తే లేదని ఖలీల్ స్పష్టంచేశారు. ఇప్పటివరకు కతార్‌లో ఉంటూ వచ్చిన ఆయన ఇకపై పాలస్తీనాకు తన స్థావరాన్ని మార్చనున్నారు. ఆయన గతంలోనే హమాస్ మిలిటరీ ఆపరేషన్స్‌లో కీలక పాత్ర పోషించారు. పాలస్తీనా రాజకీయాల్లోనూ ఖలీల్ హయాకు మంచి సంబంధాలున్నాయి. అందుకే పాలస్తీనా హక్కుల కోసం పోరాడుతున్న మిలిటెంట్ సంస్థగా పేరున్న హమాస్‌కి ఇప్పుడు ఖలీల్ హయ కొత్త బాస్ అయ్యారు. యాహ్యా సిన్వార్ మృతిపై అమెరికా ప్రెసిడెంట్ జో బైడెన్ స్పందించారు. అతడి మృతి ఇజ్రాయెల్, అమెరికాకే కాదు.. ప్రపంచ దేశాలకు కూడా ఒక గుడ్ న్యూస్ అని బైడెన్ అన్నారు. ఎలాగూ సిన్వార్ చనిపోయాడు




కనుక ఒకవేళ హమాస్ కాల్పుల విరమణ ఒప్పందానికి ముందుకు రావాలనుకుంటే ఇదే సరైన అవకాశం అని అమెరికా అభిప్రాయపడింది. ఇంతకాలం కాల్పుల విరమణ ఒప్పందానికి సిన్వార్ పెద్ద అడ్డుగా నిలిచాడని అమెరికా చెప్పుకొచ్చింది. అంటే.. రాబోయే రోజుల్లో మరోసారి కాల్పుల విరమణ ఒప్పందానికి ముందుకు రావాల్సిందిగా అమెరికా ఖలీల్‌ని ఆహ్వానించే అవకాశం లేకపోలేదని బైటడెన్ మాటలు చెప్పకనే చెబుతున్నాయి. ఇప్పటివరకు ఇజ్రాయెల్ దాడుల్లోనే చనిపోయిన గాజా వాసులు ఇప్పుడు ఎదుర్కొంటున్న మరో అతి పెద్ద శత్రువు ఆకలి. ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య యుద్ధంతో పాలస్తీనాలో ఒక భాగమైన గాజాలో ఆహారానికి కొరత ఏర్పడింది. యుద్ధం కారణంగా అక్కడ పంటలు పండించే పరిస్థితి లేదు.. బయటి నుండి లోపలికి దిగుమతి లేదు. దీంతో గాజా ప్రస్తుతం ఆకలి చావుల దిశగా పయణిస్తోందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. సిద్ధాంతాలు, లక్ష్యం పరంగా ఒకవైపు ఇజ్రాయెల్‌తో యుద్ధం విషయంలో గాజా వెనక్కి తగ్గలేని పరిస్థితి. మరోవైపు సొంతగడ్డపైనే అనేక ప్రతికూల పరిస్థితులు నెలకున్నాయి. ఇలాంటి క్లిష్ట సమయంలో హమాస్ చీఫ్‌గా ఖలీల్ బాధ్యతలు చేపట్టారు. దీంతో ఖలీల్ హయ తరువాతి నిర్ణయం ఏ విధంగా ఉండనుందనేదే ప్రస్తుతం యావత్ ప్రపంచం ఆసక్తిగా గమనిస్తోంది.

## ఆయుష్షు పెంచుకోవాలంటే ఏం చేయాలి..?
# గరుడ పురాణంలో చెప్పిన సూచనలు..!

భూమిపై పుట్టిన ప్రతి ఒక్క జీవి ఎప్పుడో ఒకప్పుడు చనిపోవాల్సిందే. కాకపోతే ఒక జీవి ముందు, ఒక జీవి తరువాత చనిపోతుంది. అందుకు మనిషి కూడా అతీతుడు కాదు. మనిషైనా ఏదో ఒక రోజున ఎలాగోలా చనిపోవాల్సిందే. దాన్ని ఎవరూ ఆపలేరు. కానీ.. మనిషి జీవిత కాలాన్ని మాత్రం నిజంగా ఆపవచ్చు. అంటే.. చావు నుంచి తప్పించుకోవడం అని కాదు. కానీ చావును కొంత ఆలస్యంగా వచ్చేలా చేయడం అన్నమాట. అంటే.. కొంత ఎక్కువ కాలం జీవించడం అని మనం తెలుసుకోవాలి. మరి అలా ఎక్కువ కాలం జీవించాలంటే ఏం చేయాలి..? అంటే.. ఇందుకు మీ వద్ద సమాధానం ఉండకపోవచ్చు. కానీ గరుడ పురాణం మాత్రం అందుకు సమాధానాలు చెబుతోంది. మరి ఆ సమాధానాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందామా. గరుడ పురాణంలో ఏముంటుందో మనందరికీ తెలిసిందే కదా. మనిషి తన జీవిత కాలంలో చేసే ఆయా పనులకు నరకంలో ఎలాంటి శిక్షలు పడతాయో అందులో క్లియర్‌గా రాసి ఉంటుంది. అయితే కేవలం ఇదే విషయం మాత్రమే కాకుండా మనిషి జీవిత కాలం పెరగాలంటే ఏం చేయాలో కూడా అందులో రాసి ఉంది. మరి మన జీవిత కాలాన్ని పెంచుకునేందుకు గరుడ పురాణం ప్రకారం ఎలాంటి సూచనలు పాటించాలో ఇప్పుడు తెలుసుకుందాం. రాత్రి పూట భోజనంలో ఎవరూ కూడా పెరుగు తినరాదు. ఎందుకంటే ఇది ఆ సమయంలో సరిగ్గా జీర్ణం కాదట. దీంతో అనారోగ్య సమస్యలు వచ్చి జీవిత కాలం, ఆయుర్ధాయం తగ్గిపోతుందట. కనుక రాత్రి పూట పెరుగు తినరాదు. రాత్రి పూట చాలా మంది డిన్నర్ చేయగానే వెంటనే నిద్రపోతారు. కానీ అలా చేయరాదట. తిన్న వెంటనే నిద్రిస్తే అనారోగ్యాలు కలిగి జీవిత కాలం తగ్గుతుందట. కాబట్టి తిన్న వెంటనే నిద్రపోరాదు. రాత్రి పూట మాంసాహారం తినరాదు. తింటే అది సరిగ్గా జీర్ణం కాక అనారోగ్య సమస్యలను తెచ్చి పెడుతుంది. దీంతో అనారోగ్యం కారణంగా మనిషి ఆయుర్ధాయం తగ్గుతుంది. త్వరగా చనిపోతాడు. కనుక రాత్రి పూట మాంసాహారం మానేస్తే జీవిత కాలాన్ని, ఆయుర్ధాయాన్ని పెంచుకో వచ్చు. కొందరు ఉదయం ఆలస్యంగా నిద్ర లేస్తారు. అలా చేయడం వల్ల అనారోగ్య సమస్యలు వచ్చి అవి జీవిత కాలాన్ని తగ్గిస్తాయట. కనుక ఎవరైనా ఉదయాన్నే త్వరగా నిద్రలేవాలి. ఆలస్యం చేయకూడదు. ఇక ఉదయాన్నే నిద్ర లేవడం వల్ల ఆ సమయంలో వచ్చే గాలిని పీల్చుకుంటే అనారోగ్య సమస్యలు కూడా దూరమవుతాయట. శ్మశానాల్లో దహన కార్యక్రమాలను నిర్వహించగానే వెంటనే ఇంటికి చేరుకోవాలి. ఎందుకంటే అక్కడ ఉండే బాక్టీరియాలు మన శరీరాల్లోకి వెళితే అనారోగ్య సమస్యలను కలిగిస్తాయి. వాటి వల్ల మనం త్వరగా చనిపోవాల్సి వస్తుంది. దీంతో జీవిత కాలం తగ్గుతుంది. కనుక ఎవరైనా ఎక్కువ కాలం జీవించాలంటే.. శ్మశానాల్లో దహన కార్యక్రమాలు ముగియగానే వెంటనే ఇంటికి చేరుకోవాలి.



అక్కడే వెయిట్ చేయరాదు. ఇక చివరిగా గరుడ పురాణం ప్రకారం.. భార్యాభర్త ఎవరైనా రాత్రి పూటే శృంగారంలో పాల్గొనాలట. ఉదయం చేయకూడదట. చేస్తే ఆయుష్షు తగ్గుతుందని, ఆ సమయంలో మనిషి శరీర రోగ నిరోధక శక్తి చాలా తక్కువగా ఉంటుందని, అలాంటి సమయం లో శృంగారంలో పాల్గొంటే వచ్చే అనారోగ్య సమస్యలు మనిషి ఆయుర్ధా యాన్ని తగ్గిస్తాయని గరుడ పురాణం చెబుతోంది. కనుక దంపతులు రాత్రి పూటే శృంగారంలో పాల్గొంటే మంచిది. ఆయుష్షు పెరుగుతుంది.

## పొదుపు సంఘాల్లో ఆన్‌లైన్ చెల్లింపులు

కొయ్యలగూడెం:పోలవరం మండలంలోని ఓ గ్రామంలో రెండు నెలల కిందట పొదుపు సంఘం మహిళలు కట్టమని ఇచ్చిన రుణ వాయిదాలను సక్రమంగా చెల్లించకుండా సంబంధిత ప్రతినిధులు దుర్వినియోగం చేశారన్న అనుమానంతో ఆ సభ్యులు ఆందోళన చేయాల్సి వచ్చింది. రెండేళ్ల కిందట కొయ్యలగూడెం మండలంలోని ఓ గ్రామంలో అదే తరహా ఆరోపణలొచ్చాయి. ఇకపై ఇటువంటి అక్రమాలకు చోటు లేకుండా సభ్యుల ఖాతాల నుంచే రుణ వాయిదాలు చెల్లించేలా డీఆర్డీఏ చర్యలు చేపట్టింది. స్త్రీనిధి రుణాలకు సంబంధించి వాయిదాల చెల్లింపుల కోసం డీఆర్డీఏ యంత్రాంగం పొదుపు సంఘాల మహిళలకు పేటీఎం యంత్రాల వినియోగంపై అవగాహన కల్పిస్తోంది. తద్వారా రుణ గ్రహీతలు చెల్లించిన సొమ్ములు పక్కదారి పట్టకుండా అక్రమాలను నిరోధించవచ్చని భావిస్తోంది. ఏలూరు జిల్లాలో ప్రయోగాత్మక పరిశీలన కోసం ఒక్కో మండలానికి అయిదారు చొప్పున మొత్తం 90 యంత్రాలను అధికారులు సరఫరా చేశారు. క్షేత్ర స్థాయిలో జరిగే సమావేశాల్లో ఏపీఎంలు, సీసీలు పొదుపు సంఘాల మహిళలకు పేటీఎం యంత్రాల వినియోగంపై అవగాహన కల్పిస్తున్నారు. పొదుపు సంఘాల మహిళల రుణ వాయిదాలను నేరుగా బ్యాంకు ఖాతాలకు చెల్లించకుండా వీవోఏలకు కట్టడం పరిపాటిగా వస్తోంది. ఈ క్రమంలో కొన్నిచోట్ల వీవోఏలు ఆ సొమ్ములను సక్రమంగా చెల్లించకుండా చేతివాటం చూపుతు న్న ఘటనలు వెలుగు చూస్తున్నాయి.

ఇలాంటి అవకతవక లకు అడ్డుకట్ట వేసేందుకు సభ్యులు తమ ఖాతాల ద్వారానే ఆన్‌లైన్ చెల్లింపులు జరిపేలా పేటీఎం యంత్రాలు ఉపయోగపడనున్నాయి. అంతేకాకుండా రసీదు పొందడం, ఇంకా ఎంత బాకీ ఉందో తెలుసు కునే వెసులుబాటు కూడా ఉంటుందని డ్వాక్రా కొయ్యలగూడెం ఏపీ ఎం సుబ్రహ్మణ్యం తెలిపారు.

## అంబానీకి ఊహించని ఎదురుదెబ్బ..
# జియో కోట కూలిపోతోందా..?




రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత తమ్ముడు పతనం తర్వాత టెలికాం రంగంలో జియో వెంచర్ తో ప్రవేశించిన సంగతి తెలిసిందే. కోట్ల మంది యూజర్లను ఉచితాలను ఆకట్టుకున్న అంబానీ ప్రస్తుతం పెద్ద దెబ్బ ఎదుర్కొంటున్నారు. ఇతరుల వ్యాపారాలను ఆఫర్లతో పడగొట్టి కట్టిన జియో కోట ప్రస్తుతం బీటలు వారుతోందని తాజా గణాంకాలు చెబుతున్నాయి. వాస్తవానికి అనంత్ అంబానీ పెళ్లి తర్వాత అంబానీకి వరుసగా ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి. చిన్న కుమారుడు అనంత్ వివాహం తర్వాత రిలయన్స్ జియో తన టారిఫ్ రేట్లను పెంచిన సంగతి తెలిసిందే. ఇది పెద్ద బ్యాక్ ఫైర్ ను చూసింది. జియో పెంపుతో ఇతర ప్రైవేటు ఆపరేటర్లు సైతం తమ ఛార్జీల మోత మోగించాయి. దీంతో యూజర్లు దీనిని నిరసిస్తూ జియో నుంచి బీఎస్ఎన్ఎల్ కి తిరిగి రావాలంటూ పెద్ద ట్రోలింగ్ కూడా జరిగింది. తక్కువ ఖర్చుకే ప్రభుత్వ సంస్థ సేవలను అందించటంతో జియో యూజర్లు ఒక్కసారిగా జంప్ కొట్టడం ప్రారంభించారు. టారిఫ్ రేట్ల పెంపు తర్వాత ఆ ప్రభావం యూజర్ బేస్‌పై స్పష్టంగా కనిపిస్తోంది. దీంతో సెప్టెంబరుతో ముగిసిన రెండవ త్రైమాసికంలో దాదాపు 10,900,000 మంది వినియోగదారులు జియోను వదిలి వెళ్లిపోయారు. ఇంత భారీ స్థాయిలో యూజర్లు జియోను విడిచిపెట్టడం అనేది నిజానికి కంపెనీకి ఆందోళనకలిగిస్తోంది. ఈ సమస్యను పరిష్కరించటానికి జియో ప్రయత్నాలు ప్రారంభిస్తోందని తెలుస్తోంది. అయితే ఒక కంపెనీ టారిఫ్‌లలో కొన్ని మార్పులను తీసుకువచ్చినప్పుడల్లా వినియోగదారులు తమ లాయల్టీని మార్చుకోవడం ఒక సాధారణ ధోరణిగా గమనించబడింది. ప్రస్తుతం తన 5జీ సేవలను ఇతర ఆపరేటర్ల కంటే వేగంగా దేశవ్యాప్తంగా విస్తరించిన వేళ యూజర్ బేస్ గతంలో ఉన్న 1.30 కోట్ల నుంచి 17 లక్షలు పెరిగి 1.47 కోట్లకు చేరుకున్నారని కంపెనీ వెల్లడించింది. ఇదే క్రమంలో యూజర్ నుంచి వచ్చే సగటు ఆదాయందీంతో యూజర్లు దీనిని నిరసిస్తూ జియో నుంచి బీఎస్ఎన్ఎల్ కి తిరిగి రావాలంటూ పెద్ద ట్రోలింగ్ కూడా జరిగింది. తక్కువ ఖర్చుకే ప్రభుత్వ సంస్థ సేవలను అందించటంతో జియో యూజర్లు ఒక్కసారిగా జంప్ కొట్టడం ప్రారంభించారు. టారిఫ్ రేట్ల పెంపు తర్వాత ఆ ప్రభావం యూజర్ బేస్‌పై స్పష్టంగా కనిపిస్తోంది. దీంతో సెప్టెంబరుతో ముగిసిన గతంలో ఉన్న రూ.181.7 నుంచి ప్రస్తుతం రూ.195.1కి పెరగగా, మొత్తం సబ్‌స్క్రైబర్ బేస్ క్షీణించింది. జియో తన యూజర్ బేస్‌కు సంబంధించి పరిస్థితి గురించి కంపెనీకి తెలుసునని, లాభాలపై ఇది గణనీయమైన ప్రభావాన్ని చూపదని తెలిపింది. తమ కస్టమర్లకు అత్యుత్తమ 5జీ నెట్‌వర్క్‌ను అందించడంపైనే తమ దృష్టి అని కంపెనీ వెల్లడించింది. ప్రస్తుతం తగ్గనున్న ఉద్యోగుల సంఖ్య మార్కెట్లోని ఇతర ఆపరేటర్లకు ఖచ్చితంగా అవకాశాన్ని కల్పిస్తుందని జియో వెల్లడించింది. రాబోయే త్రైమాసికాల్లో కంపెనీ తాను కోల్పోయిన యూజర్లను తిరిగి పొందటానికి కొత్త ఆఫర్లను లేదా తగ్గింపులను ప్రకటించే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు చెబుతున్నారు.

## ఇజ్రాయెల్ ప్రధాని నివాసం లక్ష్యంగా డ్రోన్ దాడి

పశ్చిమాసియాలో తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఆందోళనకర ఘటన చోటు చేసుకుంది. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఇంటివైపు డ్రోన్ దూసుకొచ్చింది. సిజేరియాలోని ఆయన నివాసం లక్ష్యంగా జరిగిన ఈ దాడిలో ఎవరూ గాయపడలేదని ఇజ్రాయెల్ ప్రభుత్వం వెల్లడించింది. ఆ సమయంలో ప్రధాని, ఆయన సతీమణి నివాసంలో లేరని పేర్కొంది. ఇక ఈ ఉదయం లెబనాన్‌వైపు నుంచి డ్రోన్లు దూసుకొస్తున్న తరుణంలో ఇజ్రాయెల్‌లో సైరన్లు మోగాయి. ప్రస్తుతం ఇజ్రాయెల్.. హమాస్, హెజ్‌బొల్లా గ్రూప్‌లు అంతమే లక్ష్యంగా దాడులు చేస్తోంది. హమాస్ అధినేత యాహ్యా సిన్వర్‌తో సహా నాయకత్వ హోదాలో ఉన్న పలువురిని నెతన్యాహు సేనలుహతమార్చాయి. అలాగే లెబనాన్‌లోని హెజ్‌బొల్లా చీఫ్ హసన్ నస్రల్లా సహా పలువురు కీలక కమాండర్లను మట్టుపెట్టింది. సిన్వర్ మృతి తర్వాత స్పందించిన హెజ్‌బొల్లా.. తమ పోరాట దశను మార్చేలా ప్రణాళికలు వేసుకున్నామని తెలిపింది. క్షిపణులు, డ్రోన్లతో దాడులు తీవ్రం చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో హెజ్‌బొల్లా కేంద్రమైన లెబనాన్ వైపు నుంచి మూడు డ్రోన్లు దూసుకొచ్చినట్లు ఇజ్రాయెల్ దళాలు వెల్లడించాయి. సిజేరియాలోకి ఒక భవనాన్ని డ్రోన్ ఢీకొట్టినట్లు తెలిపాయి. మరో రెండింటిని అడ్డుకున్నామని పేర్కొన్నాయి. ఇదిలా ఉంటే.. సిన్వర్ మృతితో యుద్ధం కీలకమలుపు తిరిగే అవకాశం ఉందని విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఇజ్రాయెల్ మాత్రం తమ బందీలు




విడుదలయ్యేవరకు పోరాటం ఆగదని స్పష్టం చేసింది. హమాస్ మిలిటెంట్లు ఆయుధాలను వదిలి.. బందీలను విడుదల చేస్తే వెంటనే యుద్ధం ముగిస్తామని నెతన్యాహు ప్రకటించారు. ఆపై హమాస్ తీవ్రవాదులు జనజీవన స్రవంతిలో కలిసి సాధారణ జీవితం గడిపే అవకాశం కల్పిస్తామన్నారు. లేదంటే వెంటాడి మరీ వారిని హతమరుస్తామని హెచ్చరించారు. దానికి తగ్గట్టే ఉత్తర గాజాలోని జబాలియా శిబిరంపై శుక్రవారం రాత్రి ఇజ్రాయెల్ వైమానిక దాడులతో విరుచుకుపడింది. 33 మంది పాలస్తీనా వాసులు మృతి చెందగా.. అందులో 21 మంది మహిళలే ఉన్నారు. ఇజ్రాయెల్ దాడుల కారణంగా ఇప్పటివరకు 42,500 మందికి పైగా మృతి చెందినట్లు గాజా ఆరోగ్య శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది.

## హెజ్‌బొల్లా ఆర్థిక మూలాలపై ఇజ్రాయెల్ టార్గెట్.. ఖాళీ అవుతోన్న బీరుట్ నగరం

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. హమాస్ అధినేత యాహ్యా సిన్వర్‌ను చంపిన నేపథ్యంలో ఇజ్రాయెల్ పై ప్రతీకార దాడులకు దిగుతామని లెబనాన్‌లోని హెజ్‌బొల్లాఇటీవల హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే టెల్ అవీవ్ మరిన్ని భీకర దాడులకు సిద్ధమైంది. ఈసారి హెజ్‌బొల్లా ఆర్థిక మూలాలపై గురిపెట్టింది. రానున్న గంటల్లో బీరుట్ సహా లెబనాన్ వ్యాప్తంగా పెద్ద ఎత్తున బాంబు దాడులకు పాల్పడనున్నట్లు ప్రకటించింది. ''హెజ్‌బొల్లా ఉగ్ర కార్యకలాపాలకు ఆర్థికంగా అండగా ఉండే ప్రాంతాలకు సమీపంలో ఉన్న ప్రజలు వెంటనే అక్కడి నుంచి వెళ్లిపోవాలి" అని ఇజ్రాయెల్ మిలిటరీ అధికార ప్రతినిధి డేనియల్ హగారీ హెచ్చరికలు జారీ చేశారు. లెబనాన్ వ్యాప్తంగా ఉన్న 'అల్ ఖర్ద్ అల్ హసన్' బ్రాంచీలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తామని వెల్లడించారు. 'అల్ ఖర్ద్ అల్ హసన్' అనేది లైసెన్స్ లేని గ్రే–మార్కెట్ బ్యాంక్. హెజ్‌బొల్లాకు నిధులు సమకూర్చే ప్రధాన ఆర్థిక వనరుగా పనిచేస్తోంది.

లెబనాన్ వ్యాప్తంగా దీనికి దాదాపు 30 బ్రాంచీలు ఉన్నాయి. ఇందులో సగం బీరుట్‌లోని అత్యంత రద్దీ అయిన ప్రదేశాలు, నివాస సముదాయాల్లోనే ఉండటం గమనార్హం. ఇజ్రాయెల్ హెచ్చరికలు వచ్చిన కాసేపటికే బీరుట్‌లోని పలు ప్రాంతాల్లో భారీగా పేలుడు శబ్దాలు వినిపించాయి. శివారు ప్రాంతాల్లోని దాదాపు 11 ప్రాంతాల్లో పేలుళ్లు చోటుచేసుకున్నాయి. నగరంలోని ప్రధాన అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలోనూ దాడులు జరిగాయి. మరోవైపు హెచ్చరికల నేపథ్యంలో బీరుట్‌లోని వేలాది మంది ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లిపోతున్నారు. ప్రాణభయంతో మూకుమ్మడిగా వీధుల్లోకి రావడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.



# 184 హెక్టార్లలో పంట నష్టం



**పుట్టపర్తి,,తెలంగాణ దిశ:**అల్పపీడన ప్రభావంతో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలు వ్యవసాయ, ఉద్యాన పంటలపై తీవ్ర ప్రభావం చూపాయి. వ్యవసాయ పంటలు 184, ఉద్యాన పంటలు 2.4 హెక్టార్లలో నష్టం జరిగినట్లు ఆయా శాఖాధికారులు ప్రాథమిక అంచనాలు రూపొందించారు. ఇంకా పంట నష్టం లెక్కింపు ప్రక్రియ జరుగుతోంది. కోత దశలో ఉన్న మొక్కజొన్న, వరి పంటలు బాగా దెబ్బతిన్నాయి. వరి 33 హెక్టార్లు, పత్తి 10, మొక్కజొన్న 1, వేరుసెనగ 116, కంది 14, జొన్న 1, కొర్ర 6, సమా 2 హెక్టార్లలో పంట నష్టం జరిగింది. ఉద్యాన పంటలు అరటి, వంకాయ, టమాటా 2.4 హెక్టార్లలో పంట నష్టం జరిగినట్లు అంచనా వేశారు. శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా 25 మండలాల్లో వర్షం కురిసింది. అత్యధికంగా కదిరి 60, అత్యల్పంగా అమరాపురం 1.6 మి.మీ.ల వర్షపాతం నమోదైంది. ముదిగుబ్బ 50.8, గాండ్లపెంట 37.8, బత్తలపల్లి 34.6, ఓడీసీ 28.2, రామగిరి 28.0, నల్లమాడ 26.0, ఎన్‌పీకుంట 25.0, పెనుకొండ 18.4, నల్లచెరువు 18.2,తనకల్లు 15.6, అమడ గూరు 13.4, కొత్తచెరువు 12.8, బుక్కపట్నం 12.4, రొద్దం 12.0, తాడిమర్రి 10.2, పుట్టపర్తి 8.6, తలుపుల 7.4, కనగానపల్లి 6.2, సీకేపల్లి 6.0, మడకశిర 4.0, సోమందేపల్లి 4.0, ధర్మవరం 3.8, హిందూపురంలో 2.6 మి.మీ.ల వర్షపాతం నమోదైనట్లు జిల్లా ప్రణాళికాధికారి విజయ్‌కుమార్ తెలిపారు.

# ఖాద్రీశా.. వరద ముప్పు తప్పేనా?



**కదిరి,తెలంగాణ దిశ:**కదిరిలోని ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి దక్షిణ భార తావనిలో ఎంతో ప్రాశస్త్యం ఉంది. వివిధ ప్రాంతాల నుంచి నిత్యం వేలాదిగా భక్తజనం వచ్చి స్వామిని దర్శించుకుంటూ ఉంటారు. భక్తుల కొంగు బంగారమైన స్వామి.. ఏటా కోట్లాది రూపాయలు ఆదాయం సమకూరే క్షేత్రానికి వరద ముప్పు పొంచి ఉంది. దీనికి కారణం అధికార యంత్రాంగం అనుసరిస్తున్న నిర్లక్ష్యవైఖరే. భారీ వర్షాలు వచ్చినప్పుడల్లా ఆలయంలోకి వరద నీరు ప్రవేశిస్తున్నా.. అధికారులు ప్రత్యేక దృష్టి సారించి శాశ్వత పరిష్కారం చూపలేకపోతున్నారు. గురువారం రాత్రి ఆలయంలోకి వరద రావడంతో భక్తులు పడరాని పాట్లు పడ్డారు. మోస్తరు నుంచి భారీ వాన వస్తే చాలు ఇదే పరిస్థితి తలెత్తుతున్నా పాలకవర్గం, అధికారులు తాత్కాలిక మరమ్మతులతో సరిపెడుతున్నారు. ఆలయ పరిసరాల్లోని కాలువలు పూడిక పేరుకుపోయి తరచూ స్తంభించిపోతున్నా వాటి నిర్వహణ కరవైంది. మరోవైపు ఆక్రమణలకు గురికావడంతో పరిస్థితి మరింత జఠిలంగా మారుతోంది. ఇదిలా ఉండగా సీసీ రోడ్డు నిర్మాణం ఆలయం వైపు వాలుగా ఉండటంతో వరద లోనికి వెళుతోంది. తూర్పు గోపురం ముందున్న ధ్వజస్తంభానికి సమీపాన కాలువ రూపు కోల్పోయింది. గోపురం ముందు ఉత్తరం వైపు నుంచి మురుగు, వర్షపునీరు వెళ్లేందుకు నిర్మించినా ఆక్రమణలకు గురైంది. మోస్తరు నుంచి భారీ వర్షం వస్తే తూర్పు గోపురం గుండా వరద నీరు ఆలయంలోకి వెళ్తోంది. ఆవరణ నుంచి పడమర గోపురం దిశగా వరద బయటికి వస్తుంది. ఆక్రమణలు తొలగించడం, కాలువను విస్తరించడం.. వారానికి ఒకటి, రెండు సార్లైనా పూడిక మట్టి తొలగించి.. పకడ్బందీగా నిర్వహణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని భక్తులు పేర్కొంటున్నారు. మున్సిపల్ అధికారుల సమన్వయంతో వరద నీరు ఆలయంలోకి రాకుండా చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే ఇంజినీర్లతో చర్చించాం. ఆక్రమణలు తొలగించి వరద సమస్య లేకుండా శాశ్వత పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తాం.

# ఏకోపాధ్యాయులకు విముక్తి



**తిరుపతి,తెలంగాణ దిశ:**1,2,4,7,10.. ఇవన్నీ క్రికెటర్ల స్కోరు అనుకునేరు.. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య.. కొన్నిచోట్ల పిల్లలు లేక అక్కడి ఉపాధ్యాయులను అదే మండలంలో మరో పాఠశాలకు డిప్యుటేషన్‌పై పంపారు.. మనబడి నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ర్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని గత ప్రభుత్వ పాలకులు చెప్పిన కాకి లెక్క లకు ప్రస్తుత పరిస్థితి ఇదీ.. వైకాపా పాలనలో తెచ్చిన జీవో 117 అమలు చేసి 3, 4, 5 తరగతుల విలీనంతో ఆ ప్రభావం ప్రాథమిక పాఠశా లలపై పడింది.. దీంతో ఆ ప్రాంతాల్లోని తల్లిదండ్రులు తమ పిల్లలను వేరేచోట లేక ప్రైవేటు పాఠశాలలకు పంపడంపై అక్కడి ఉపాధ్యాయులు అవగాహన కల్పించినా వారు వినలేదు.. నాటి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పడిపోయింది. వైకాపా హయాంలో తెచ్చిన జీవో 117 అమలుతో పేద విద్యార్థులు చదువుకు దూరమయ్యారు. జాతీయ నూతన విద్యావిధానం-2020 పేరుతో 117 జీవో అమలు చేసి 98 మంది కంటే విద్యార్థులు తక్కువ ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లోని 3, 4, 5 తరగతులను, కిలోమీటరు దూరంలో ఉన్న హైస్కూళ్లలో విలీనం చేశారు. మరోపక్క హేతుబద్ధీకరణ పేరుతో ఉపాధ్యాయులను బదిలీ చేశారు. ఉమ్మడి జిల్లాలోని 1,946 ఏకోపాధ్యాయ పాఠశాలల్లో, కేవలం ఒక్క ఉపాధ్యాయుడే 1-5 తరగతుల్లో అన్ని పాఠ్యాంశాలు బోధిస్తున్నారు. కూటమి ప్రభుత్వం రాగానే విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించింది. వచ్చే విద్యాసంత్సరం నుంచే జీవో 117 రద్దుకు చర్యలు తీసుకోనుంది. విద్యార్థుల ప్రవేశాలు తక్కువగా ఉండటం, మౌలిక వసతులు.. బోధన తదితర వివరాలు తెలుసు కునేందుకు పూతలపట్టు మండలం ఆకణాంబట్టు జడ్పీ ఉన్నత పాఠశాలను ఇటీవల విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆపై ఉపాధ్యాయ సంఘాల నాయకులతో మంత్రి ఇటీవల చర్చించగా.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గడానికి ప్రధాన కారణం జీవో 117అని తేలింది. దీన్ని రద్దు చేస్తే ప్రభుత్వ పాఠశాలలకు గత వైభవం వస్తుందని అందరూ మంత్రి దృష్టికి తీసుకురావడంతో వచ్చే విద్యా సంవత్సరం నుంచి దీన్ని తప్పక రద్దు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. దీంతో ప్రాథమిక పాఠశాలలకు పూర్వ వైభవం వస్తుందని ఉపాధ్యాయులు ఆశిస్తున్నారు.

## ఐదేళ్లుగా భర్తీగాని ఏఈ పోస్టులు

# గత ప్రభుత్వ నిర్వాకంతో సేవలకు విఘాతం



**చిత్తూరు,తెలంగాణ దిశ:**అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్ ప్రకారం ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను ఏటా భర్తీ చేస్తామన్న వైకాపా ప్రభుత్వం చివరకు నిరుద్యోగులను దగా చేసింది.. విద్యుత్తుశాఖను అస్తవ్యస్తంగా మార్చేసి పాలనా వ్యవహారాలను కొందరు ప్రజాప్రతినిధులు సొంత అవసరాలకు ఉపయోగించుకున్నారనే ఆరోపణలు వెల్లువెత్తాయి.. వేలాది సంఖ్యలోభర్తీ కాని సర్కారు కొలువులతోయంత్రాంగంపై పనిభారం, ఒత్తిడి కారణం గా సత్వర సేవలు, అభివృద్ధి పనులకు విఘాతం ఏర్పడింది.. గత ఐదేళ్లలో రాష్ట్రంలోని విద్యుత్తు శాఖలో కీలకంగా ఉన్న ఖాళీలు భర్తీ కాని దుస్థితి.. దీంతో జిల్లాలోని చిత్తూరు అర్బన్, చిత్తూరు రూరల్ డివిజన్లలో ఏఈల కొరత తీవ్రంగా వేధిస్తోంది.. ఎస్‌పీడీసీఎల్‌లో రెగ్యులర్ ఏఈల నియామకాలు చేపట్టకపోవడంతో ప్రత్యామ్నాయంగా సబ్ ఇంజినీర్లు, సమీపంలోని ఏఈలకు అదనపు బాధ్యతలు అప్పగిస్తున్నారు.. రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టిన కూటమి ప్రభుత్వం విద్యుత్తు శాఖలో ఏఈల పోస్టుల భర్తీకి చర్యలు చేపడుతుందనే ఆశతో నిరుద్యోగులు, వినియోగదారులు ఎదురుచూస్తున్నారు. విద్యుత్తు శాఖలో ఏళ్ల తరబడి ఏఈలతో పాటు క్షేత్రస్థాయి సిబ్బంది పోస్టులు భర్తీకి నోచుకోలేదు. దీంతో అందుబాటులో ఉన్న అధికారులు, సిబ్బందికి అవస్థలు తప్పడం లేదు. ఫలితంగా ప్రస్తుతం ఉన్న వారినే పలుచోట్ల ఇన్‌ఛార్జిలుగా నియమించి కాలయాపన చేస్తున్నారు. తద్వారా అధిక పనిభారంతో అధికారులు, సిబ్బంది నిత్యం ఇబ్బంది పడుతున్నారు. తమ బాధలు ఎవరికీ చెప్పుకోలేక గుంభనంగా ఉన్నారు. విద్యుత్తు వినియోగదారుల సమస్యలు సత్వరమే పరిష్కారానికి క్షేత్రస్థాయి సిబ్బంది అందుబాటులో ఉండాలి. ఈ శాఖలో క్షేత్రస్థాయిలో కీలకమైన ఏఎల్‌ఎం(అసిస్టెంట్ లైన్‌మెన్), జేఎల్‌ఎం(జూనియర్ లైన్ మ్యాన్), పోస్టులు 70-80 శాతం మేరకు కొన్నేళ్లుగా భర్తీకి నోచుకోలేదు. సిబ్బంది కొరతతో సమస్యల పరిష్కారంలో జాప్యం సహా అవే సమస్యలు పునరావృతమవుతున్నాయని వినియోగదారులు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగుల భర్తీకి ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. జాబ్ క్యాలెండర్ పేరుతో శాఖల వారీగా ఏటా పోస్టుల భర్తీ చేపట్టాలని ఇప్పటికే నిర్ణయించింది. ఈ క్యాలెండర్‌లో విద్యుత్తు శాఖను చేర్చడం ఎంతో శుభపరిణామమని ఆ శాఖ అధికారులు, సిబ్బంది పేర్కొంటున్నారు.

# గ్రామీణ దారులకు మోక్షం

**సూళ్లూరుపేట,తెలంగాణ దిశ:** వైకాపా ప్రభుత్వ హయంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ రోడ్లను బాగు చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆ మేరకు పనుల్లో కదలిక మొదలైంది. తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో మూడేళ్ల కిందట నిలిచిన న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు (ఎన్‌డీబీ) రోడ్లను బాగు చేసేందుకు శ్రీకారం చుట్టింది. ఉన్న ఏక వరుస రహదారులను రెండు వరుసలుగా విస్తరించేందుకు 2019లో ఎన్‌డీబీ ముందుకొచ్చింది. ఈ పనులకు ఎన్‌డీబీ 60 శాతం నిధులు రుణంగా ఇస్తుంది. మిగిలిన 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చాలి. గత ప్రభుత్వం నిధులను మంజూరు చేయకపోవడంతో పలుచోట్ల ప్రారంభానికి నోచుకోలేదు. మరికొన్ని చోట్ల చేపట్టిన పనులు పూర్తి చేయకుండానే గుత్తేదారులు వదిలేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రం వాటా ఇచ్చేందుకు సుముఖత తెలపడంతో ఎన్‌డీబీ సానుకూలంగా స్పందించింది. చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో రోజుకు రెండు వేలకు పైగా వాహనాలు రాకపోకలు సాగించే (పీసీయూ) రహదారులను గుర్తించి, వాటిని రెండు వరుసలుగా విస్తరించేలా గత తెదేపా హయాంలో నిర్ణయిం చారు.



# పర్యాటక భవనం పూర్తయ్యేదెన్నడో?



**తిరుపతి,తెలంగాణ దిశ:** పర్యాటక రంగానికి అనేక అవకాశాలు ఉన్న జిల్లాలోనే ఆ శాఖకు ప్రత్యేక భవనం లేకుండా పోయింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని అలిపిరి ప్రాంతంలో నాడు తెదేపా ప్రభుత్వం పనులు చేపట్టింది. అయితే వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క పనీ చేయలేదు. దీంతో ఐదేళ్లుగా నిర్మాణ పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం పర్యాటక రంగంపై ప్రత్యేక దృష్టిసారించింది. ఈ నేపథ్యంలో దీన్ని అందుబాటులోకి తీసుకువస్తే యాత్రికులకు పర్యాటక ప్రదేశాలపై పూర్తి సమాచారం తెలుసుకునేందుకు అవకాశం ఉంటుంది. రుయా ఆసుపత్రి ఎదురుగా ఎకరా స్థలంలో పర్యా టక భవనాన్ని రూ.17 కోట్లతో 2013లో పనులు ప్రారంభించారు. ఇది పూర్తయితే మొత్తం 103 గదులు, అత్యాధునిక సమావేశ మందిరం, పర్యాటకశాఖ డివిజినల్ కార్యాలయం, కేంద్రీయ విచారణ కార్యాలయం అందుబాటులోకి వస్తుంది. 2014లో చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత పనులు వేగవంతంగా నడిచాయి. 2019లో నాడు తెదేపా అధికారంలో ఉన్నంత వరకు రూ.11 కోట్లు ఖర్చు చేశారు. వైకాపా హయాంలో కనీసం పట్టించుకోలేదు. తాజాగా కూటమి ప్రభుత్వం దీనిపై దృష్టిసారించింది. ఇప్పటికే మిగిలిన పనులకు అధికారులు టెండర్లు పిలిచారు. ఇక్కడే ఓ సమస్య ఏర్పడింది. పలు అంశాలకు సంబంధించి కార్పొరేషన్ అధికారుల నుంచి అనుమతులు రావాల్సి ఉందని పేర్కొంటున్నారు. ఒక్కసారి అనుమతులు వస్తే పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేస్తున్నారు. దీనిపై జ్ఞకలెక్టర్ ప్రత్యేక దృష్టిసారించి పర్యాటక, కార్పొరేషన్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తే భవన నిర్మాణం పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వస్తుంది. తిరుమల భక్తులకు జిల్లాలోని పర్యాటక ప్రాంతాలపై సరైన సమాచారం ఉండట్లేదు.
ఇది అందుబాటులోకి వస్తే సులువుగా తెలుసుకోవచ్చు. దీనివల్ల ప్రజలకు ఆహ్లాదకరమైన ప్రదేశాలు చూసిన అనుభూతి కలగడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.

# జీవితాల్లో పాలు పోస్తున్నారు..!



**శాంతిపురం,తెలంగాణ దిశ:**రెండున్నర దశాబ్దాల కిందట గ్రామాల్లో దేశవాళీ ఆవులు మాత్రమే కనిపించేవి. ఇతర జాతి ఆవులు అక్కడక్కడ మాత్రమే ఉండేవి. అర లీటరు పాలు కొనాలంటే పక్క గ్రామాలకు వెళ్లాల్సిన పరిస్థితి. ఆరుతడి పంటల సాగుకు అనువైన నేలలు, పశుపోషణ కు అనుకూల వాతావరణం ఉండటంతో పాడి పరిశ్రమను అభివృద్ధి చేయాలని 20 ఏళ్ల కిందటే సీఎం నారా చంద్రబాబు నాయుడు సంకల్పించారు. రైతు కుటుంబాల తోపాటు వ్యవసాయ కూలీల ఇళ్లలోనూ క్షీర విప్లవాన్ని తీసుకురావాలన్న ఆశయంతో ప్రభుత్వ పరంగా ప్రోత్సాహకాలు అందించేందుకు శ్రీకారం చుట్టారు. పలమనేరు, కుప్పం, పుంగనూరు నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున పశుపోషణ చేపడుతున్నారు. ఐదెకరాల నుంచి అర ఎకరం పొలం కలిగిన రైతులు సైతం ఇటు వైపు మొగ్గు చూపుతున్నారు. పంటలకు గిట్టుబాటు లేని పరిస్థితుల్లో పాడితో చక్కటి ఆదాయాన్ని సాకారం చేసుకుంటు న్నారు. విద్యావంతులైన నిరుద్యోగులు, యువత, మహిళలు పశు పోషణను జీవనోపాధిగా మలుచుకున్నారు. శాంతిపురం మండలం సొన్నేగానిపల్లె పంచాయతీ గుండిశెట్టిపల్లెలో 200 కుటుంబాలు ఉన్నాయి. వందశాతం పాడిపోషణే ఆధారం. సగటున ప్రతి ఇంటికి నాలుగు ఆవులు పోషిస్తున్నారు. రోజూ 2 వేల లీటర్ల పాలు విక్రయిస్తున్నారు. కుప్పంలో వర్షాభావం, నీటి ఎద్దడి ప్రభావంతో వ్యవసాయంలో నష్టపోతున్న రైతులు ప్రత్యామ్నాయ మార్గంగా పశుపోషణ చేపట్టాలని 1989లో స్థానిక ఎమ్మెల్యేగా చంద్రబాబునాయుడు చెప్పిన మాటలను అప్పట్లో రైతులు పెద్దగా పట్టించుకోలేదు. స్థానికంగా పాలసేకరణ డెయిరీలు ఏర్పాటు చేయిస్తానని.. ప్రతి ఇంటా పాడి ఆవులు ఉండే విధంగా కృషి చేస్తానని ఆయన ఇచ్చిన హామీలను కొందరు నమ్మలేదు. 1994లో తెదేపా అధికారాన్ని చేపట్టడం, చంద్రబాబు ఆర్థిక, రెవెన్యూశాఖ మంత్రి, వెనువెంటనే సీఎం కావడంతో కుప్పంలో పాడి పరిశ్రమకు బీజం పడింది. ప్రభుత్వం అందించిన రాయితీలు సద్వినియోగం కుప్పం వాసులు చంద్రబాబు చెప్పిన మాటలు అక్షరాలా నిజం చేశారు. నాలుగు మండలాల్లో 70 వేల కుటుంబాలు ఉండగా.. 60 శాతం కుటుంబాలు రోజుకు దాదాపు ఆరు లక్షల లీటర్ల పాలు ఉత్పత్తి చేస్తున్నారు. మాది శాంతిపురం మండలం గుండిశెట్టిపల్లె. ఎమ్మెస్సీ పూర్తి చేసి స్థానికంగా ప్రైవేటు పాఠశాలలో టీచరుగా పని చేస్తున్నా. పొలం వద్ద పశుపోషణ షెడ్డు ఏర్పాటు చేసుకొని 15 ఆవులు పోషిస్తున్నా. రోజుకు 150 లీటర్ల పాలు విక్రయిస్తున్నా. ఇద్దరు కూలీలకు ఉపాధి కల్పిస్తున్నా. నెలకు రూ.80 వేల వరకు ఆదాయం లభిస్తోంది.

# నిలిచిన అడవిపల్లె ప్రాజెక్టు పనుల్లో కదలిక



**చిత్తూరు,తెలంగాణ దిశ:**చిత్తూరు నగర జనాభా సుమారు రెండు లక్షలు. రోజుకు 27 ఎంఎల్‌డీ నీటి అవసరం ఉంది. ఇందులోఎన్టీయార్ జలాశయం రోజుకు 5 ఎంఎల్‌డీ(మిలియన్ లీటర్ల నీరు), 450 బోర్ల నుంచి 22 ఎంఎల్‌డీ నీటిని సరఫరా చేస్తున్నారు. వర్షాలు పడక ఎన్టీయార్ జలాశయం ఎండిపోతే సమీప ప్రాంతాల్లోని రైతుల బావులతో పాటు అదనంగా బోర్లను డ్రిల్లింగ్ చేయడం.. అరకొర నీటిని సరఫరా చేయడం రివాజుగా మారింది.ఈ పరిస్థితుల్లో పలువురు ప్రజాప్రతినిధుల అభ్యర్థన మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్తూరు ప్రజల తాగునీటి సమస్యను పలుమార్లు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో.. 2018లో అమృత్ పథకం ద్వారా సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టింది. పీలేరు నియోజకవర్గం కేవీపల్లె మండలంలోని అడవిపల్లె రిజర్వాయర్ నుంచి చిత్తూరుకు పైపులైన్ల ద్వారా 37ఎంఎల్‌డీ నీటిని తీసుకురావడానికి 2018లో అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందుకు సంబంధించి నివేదికలను రాష్ట్రప్రభు త్వం కేంద్రానికి పంపడంతో అమృత్ పథకం కింద రూ.250 కోట్ల వి డుదలకు అమోదం తెలిపి నిధులను విడుదల చేసింది. పనులను ప్రారం భించిన అధికారులు అడవిపల్లె రిజర్వాయర్ నుంచి పూతలపట్టు మండలం లోని ఎ.రంగంపేట క్రాస్ వరకు అంటే సుమారు 75 కిలోమీటర్ల వరకు పైపులైన్ పనులను పూర్తి చేశారు. ఆ తరువాత ఎన్నికలు రావడం టీడీపీ ప్రభుత్వం అధికారాన్ని కోల్పోవడంతో పైపులైను పనులను వైసీపీ ప్రభుత్వం గాలికొదిలేసింది.గత ఎన్నికల్లో చిత్తూరు ఎమ్మెల్యే టీడీపీ అభ్యర్థి గురజాల జగన్మోహన్ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అడవిపల్లె రిజర్వాయర్ నుంచి పైపులైను కనెక్షన్ పనులు పూర్తి చేసి చిత్తూరు నగరానికి తాగునీటి సమస్య లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. టీడీపీ నాయకులు దొరబాబు, కటారి హేమలత, కాజూరి బాలాజీ తదితర నాయకులతో కలసి మే 1వ తేదీన అడవిపల్లె రిజర్వాయర్‌ను సందర్శించారు.ఈ నేపథ్యంలో ఆగిపోయిన పైపులైన్ పనులను ప్రారంభించేందుకు కూటమి ప్రభుత్వం రాగానే ప్రయత్నాలు మొదలయ్యాయి. ప్రాజెక్టు నుంచి 0.785 టీఎంసీ నీటి ఉపసంహరణ, ఇంటెక్‌వెల్ అనుమతి కోసం జలవనరుల శాఖ చీఫ్ ఇంజనీర్ నుంచి ప్రభుత్వానికి లేఖ పంపించాల్సి ఉంది. ఎ.రంగంపేట క్రాస్ నుంచి చిత్తూరు నగరానికి 15 కిలోమీటర్ల వరకు పైప్‌లైన్ వేయడానికి జాతీయ రహదారుల శాఖ అనుమతి నిరాకరించగా ఉన్నతాధికారులతో చర్చిస్తున్నారు. అలాగే దామల చెరువులోని పుదిపట్లబయలులో వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించి తిరుపతి ఆర్డీవోతో, పాకాల తహసీల్దార్‌తో సంప్రదిస్తున్నారు. ముందుకు పోలేదు. ప్రస్తుతం వివిధ దశల్లో ఆగిపోయిన పనుల వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం.మా ప్రయత్నాలు ఫలిస్తే వచ్చే ఏడాది వేసవినాటికి చిత్తూరు ప్రజలకు అడవిపల్లె ప్రాజెక్టు నుంచి తాగునీటిని అందిస్తాం.

# తిరుపతి జిల్లాలో పీహెచ్‌సీలకు సుస్తీ



**తిరుపతి,తెలంగాణ దిశ:** జిల్లాలో పీహెచ్‌సీలకు సుస్తీ చేసింది. పలుచోట్ల వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం ఉంటే.. కొన్నిచోట్ల మౌలిక వసతులు సరిగా లేవు. దీనికి సీఎం సొంత మండలంలోని కొటాల పీహెచ్‌సీ కూడా మినహా యింపేమీ కాదు.జిల్లావ్యాప్తంగా ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్ చేపట్టిన పరిశీలనలో వెల్లడైన వాస్తవాలిలా ఉన్నాయి.అక్కడా సిబ్బంది తప్ప డాక్టర్లు కనిపించలేదు. ఈ పీహెచ్‌సీకి ఏడేళ్లుగా సొంత భవనం లేదు. తొలుత హైస్కూలు భవనంలో నడవగా ప్రస్తుతం గ్రామ సచివాలయ భవనంలోని ఓ గదిలో నిర్వహిస్తున్నారు. ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, ఎక్స్‌రే టెక్నీషియన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. టెక్నీషియన్లను నియమించినా పనిచేయడానికి ల్యాబ్ గానీ,పరికరాలు గానీ, ఎక్స్‌రే యూనిట్ గానీ లేవు. చివరికి సిబ్బంది సమీక్షా సమావేశాలు సైతం ఈ చిన్నగదిలో జరిపే వీల్లేక.. చంద్రగిరి ఈ సిత్రం చూడండి. డాక్టర్లు కూర్చుని రోగులకు వైద్య సేవలందించాల్సిన చోట ఇద్దరు స్టాఫ్ నర్సులు, అటెండరు ఉన్నారు. వీరే డాక్టర్ విధులను నిర్వర్తిస్తున్నారు.కొటాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించినప్పుడు కనిపించిన దృశ్యమిది. ఇద్దరు డాక్టర్లున్నా ఆరోగ్య కేంద్రానికి రాలేదు. అక్కడికి సమీపంలోని పాండురంగయ్యగారిపల్లిలో 104 వాహనం ద్వారా వైద్య సేవలందిస్తున్నారని సిబ్బంది చెప్పారు. అక్కడా సిబ్బంది తప్ప డాక్టర్లు కనిపించలేదు. ఈ పీహెచ్‌సీకి ఏడేళ్లుగా సొంత భవనం లేదు. తొలుత హైస్కూలు భవనంలో నడవగా ప్రస్తుతం గ్రామ సచివాలయ భవనంలోని ఓ గదిలో నిర్వహిస్తున్నారు. ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, ఎక్స్‌రే టెక్నీషియన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. టెక్నీషియన్లను నియమించినా పనిచేయడానికి ల్యాబ్ గానీ, పరికరాలు గానీ, ఎక్స్‌రే యూనిట్ గానీ లేవు.చివరికి సిబ్బంది సమీక్షా సమావేశాలు సైతం ఈ చిన్నగదిలో జరిపే వీల్లేక.. చంద్రగిరి ప్రభుత్వాస్పత్రికి వెళుతుంటారు. ఇంతకీ చెప్పలేదు కదా..ఈ కొటాల పీహెచ్‌సీ ఉన్నది మరెక్కడో కాదు. సాక్షాత్తూ సీఎం చంద్రబాబు సొంత మండలమైన చంద్రగిరి పరిధిలో. ఆయన స్వగ్రామమైన నారావారిపల్లెకు ఐదు కిలోమీటర్ల చేరువలో. డక్కిలి పీహెచ్‌సీలో రెండు గంటలు ఆలస్యంగా 10 గంటలకు స్టాఫ్ నర్సు హాజరయ్యారు.ఎక్స్‌రే టెక్నీ షియన్ ఓపీలో రోగులకు చీటీలు రాస్తూ కనిపించారు. ఆరా తీస్తే ఎక్స్‌రే టెక్నీషియన్ పోస్టు ఉండటంతో ఆయన్ను నియమించారు అయితే ఆయన పనిచేయడానికి ఎక్స్‌రే పరికరాలు మాత్రం లేవు. దీంతో ఖాళీగా ఉండటం ఎందుకని ఓపీలో రోగులకు చీటీలు రాస్తున్నారు. ఇది బాలాయ పల్లి పీహెచ్‌సీలోని ప్రసూతి గది. పైకప్పు దెబ్బతినడంతో వర్షానికి ఉరుస్తోంది. అందుకే నీళు కారుతున్న చోట ఇలా బకెట్ పెట్టారు. పైకప్పు మొత్తం బలహీనపడిపోయి కాంక్రీటు పెచ్చులూడి పడుతున్నాయి. వ్యాక్సిన్ నిల్వ ఉంచిన గదిలోనూ ఇదే పరిస్థితి. బాలాయపల్లి నుంచి 8 కిలోమీటర్ల దూరంలోఉన్న జయంపు గ్రామంలో ప్రభుత్వం ఏడాదన్నర కిందట పీహెచ్‌సీ మంజూరు చేసింది. భవనాల నిర్మాణానికి నిధులు మంజూరైనా నిర్మాణం మొదలు కాలేదు.భవన వసతి లేకపోవడంతో ఒక డాక్టర్ పోస్టు మాత్రమే మంజూరైంది. ఇక్కడ మహిళా వైద్యురాలిగా నియమితులైన వియో నా.. ఏడాదిగా బాలాయపల్లి పీహెచ్‌సీలోనే విధులు నిర్వర్తిస్తున్నారు.

# తిరువూరు టీడీపీలో వర్గపోరు..?

**విజయవాడ,తెలంగాణ దిశ:** తిరువూరు టీడీపీలోగ్రూప్ రాజకీయాలు చల్లారడం లేదు. స్థానిక ఎమ్మెల్యే, లోకల్ టీడీపీ నేతల మధ్య విభేదాలు భగ్గుమంటున్నాయి. స్థానిక నేత రమేశ్ రెడ్డిపై 48గంటల్లో చర్యలు తీసుకోకుంటే రాజీనామా చేస్తానంటూ ఎమ్మెల్యే అధిష్ఠానానికి అల్టిమేటం జారీ చేశారు. ఎమ్మెల్యే బాగోతాలు బోలెడు ఉన్నాయంటూ స్థానిక పార్టీ నేతలు రచ్చకెక్కారు. తిరువూరు ఎపిసోడ్‌పై టీడీపీ హైకమాండ్ దృష్టిసారించింది. నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది.ఎన్టీఆర్ జిల్లా తిరువూరు టీడీపీ వర్గపోరు పార్టీ హైకమాండ్‌కు పెద్ద తలనొప్పిగా మారింది. స్థానిక ఎమ్మెల్యే, లోకల్ లీడర్ల మధ్య తరుచూ వివాదాలు రాజుకుంటున్నాయి. తాజాగా ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ రావు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అలవాల రమేష్‌రెడ్డి మధ్య విభేదాలు భగ్గుమన్నాయి.ఓ మహిళను రమేశ్ రెడ్డి వేధించారంటూ ఎమ్మెల్యే కొలికిపూడి తీవ్ర ఆరోపణలు చేయడంతో ఒక్కసారిగా పార్టీలో తీవ్రచర్చనీ యాంశమైంది. సొంత పార్టీ నేతపైనే ఎమ్మెల్యే ఆరోపణలు చేయడంతో హాట్ టాపిక్‌గా మారింది. ఎమ్మెల్యే ఉద్దేశపూర్వకంగా అసత్య ఆరోపణలు చేస్తున్నారంటూ రమేశ్ రెడ్డి వర్గం రివార్స్ అటాక్ మొదలుపెట్టారు. ఇలా స్థానిక గ్రూప్ రాజకీయాలు తిరువూరులో నాటకీయ పరిణామాలకు తెరతీశారుకూటమి పొత్తులో భాగంగా అనేకమంది టీడీపీ సీనియర్ ఎమ్మెల్యేలకు, పార్టీ విధేయులకు కూడా దక్కని సువర్ణ అవకాశం కొలికపూడిని వరించింది. మొదటసారి ఎమ్మెల్యే అయిన కొలికపూడి ప్రభుత్వ కార్యక్రమాలతో కన్నా వ్యక్తిగత వివాదాలతోనే ఎక్కువగా వార్తలలో నిలుస్తున్నారు. నిత్యం ఎదో ఒక వివాదంతో వార్తలలో నిలుస్తూ చివరికి టీడీపీ పార్టీ అధిష్టానం ఆగ్రహానికి గురయ్యారు. అలాగే ఆ పార్టీ క్రమశిక్షణా సంఘం ముందు గతంలో హాజరై వివరణ కూడా ఇచ్చుకున్నారు కొలికపూడి.పార్టీ క్రమశిక్షణ సంఘం విచారణ చేపట్టిన తర్వాత కొలికిపూడి కాస్త వెనక్కి తగ్గినట్లు కనిపంచారు. అయితే ఇప్పుడు ఆకస్మాత్తుగా కొలికపూడి జూలు విదిల్చారు. రమేశ్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని అధిష్టానికి ఆల్టిమేటం జారీ చేశారు.

రమేశ్ రెడ్డిపై తాను ఫిర్యాదు చేసిపది రోజులు అవుతున్నా పట్టించుకోలేదని, 48 గంటల్లో రమేశ్ రెడ్డిపైచర్యలు తీసుకోకపోతే ఎమ్మెల్యే పదవికే రాజీనామా చేస్తానని ప్రకటించి కాక రాజేశారు. ఎప్పుడూ అధిష్టానం నుంచి అక్షింతలు వేయించుకునే కొలికపూడి రివర్స్ లో పార్టీ అధిష్ఠానంపై అటాక్ చేయడం పొలిటికల్ సర్కిళ్లలో బిగ్ డిబెట్ పాయింట్‌గా మారింది.మొత్తానికి తిరువూరు ఎపిసోడ్‌పై టీడీపీ హైకమాండ్ దృష్టి సారించింది.

తిరువూరులో జరిగిన పరిణామాలపై నివేదిక ఇవ్వాలని పార్టీ హైకమాండ్‌ఆదేశాలు జారీ చేసింది. జిల్లా పార్టీ అధ్యక్షుడు, రీజినల్ కోఆర్డినేటర్, విజయవాడ ఎంపీ, ముగ్గురిని కలిపి నివేదిక ఇవ్వాలని అధిష్టానం ఆదేశించింది. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాస్ ఆరోపణలను రమేశ్‌రెడ్డితీవ్రంగా ఖండిస్తున్నారు. ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివా సరావు తనను 2 కోట్లు డిమాండ్ చేశారని ఇవ్వనందుకే కక్షగట్టారని రమేష్‌రెడ్డి చెబుతున్నారు. 3 దశాబ్దాలుగా టీడీపీ తరఫున ప్రజలకు సేవ చేసుకుంటూ బతుకుతుంటే, లేనిపోని నిందలు వేస్తూ సస్పెండ్ చేయించేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు.ఏదీఏమైనా తిరువూరు టీడీపీలో వర్గపోరు ప్రస్తుతం రాష్ట్రరాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈవివాదంపై రిపోర్ట్ తీసుకున్నాక హైకమాండ్ ఎటువంటి చర్యలు తీసుకుంటుందనేదిఉత్కంఠగా మారింది. పార్టీ ఐక్యతను కాపాడుకోవడం టీడీమీుందున్న ప్రధాన సవాలుగా కనిపిస్తోంది.

# పాపం...సుజనా..!

**విజయవాడ,తెలంగాణ దిశ:** బీజేపీ నేత, మాజీ రాజ్యసభ సభ్యుడు సుజనా చౌదరికి ఈసారి రాజకీయంగా కలసి రాలేదని అనుకోవాలి. బీజేపీలో ఉన్నప్పటికీ ఆయన కేవలం ఎమ్మెల్యేగా ఒక నియోజ కవర్గా నికి పరిమితం కావాల్సి వచ్చింది. రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా ఆయన ఢిల్లీలో ఒక ఊపు ఊపిన నేత నేడు మౌనంగానే ఉంటున్నారు. తన నియోజకవర్గానికే పరిమితి అయ్యారు.కాదు..కాదు..ని యోజకవర్గానికి.. అందులో నూ విజయవాడలోని ఒక ప్రాంతానికే పార్టీ పరిమితం చేసిందని చెప్పక తప్పదు. సుజనా చౌదరి సామాజికంగా, ఆర్థికంగా బలమైన నేత. టీడీపీ నుంచి బలమైన నేతగా ఎదిగినా 2019 ఎన్నికల్లో పార్టీ



రాష్ట్రంలో ఓటమి పాలయి న తర్వాత సుజనా చౌదరి బీజేపీ లోకి జంప్ అయ్యారు. అప్పటి వరకూ కేంద్ర మంత్రిగా ఆయన రాష్ట్రంలో పర్యటిస్తూ హల్ చల్ చేసేవారు. ఆయన తనకంటూ ఒక ఇమేజ్ ను ఏర్పరుచుకున్నారు. కానీ బీజేపీ ఆయనను ఎక్కడ కొట్టాలో అక్కడ కొట్టినట్లయిందన్న కామెంట్స్ బలంగా వినిపిస్తున్నాయి. మొన్నటి ఎన్నికల్లో సా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి సుజనా చౌదరి పోటీ చేశారు. పార్టీ కూడా వెంటనే ఆయన కు ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చింది. ఎంపీ టిక్కెట్ ఆశిస్తే ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చి మొదటి దెబ్బ కొట్టిం దంటా రు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో కూటమిలోని మూడు పార్టీలూ ఒక్కసారి కూడా గెలిచిన దాఖలాలు లేవు.

# రేవుల్లో ప్రత్యక్షం..ఆన్‌లైన్‌లో అదృశ్యం..!



**రాజమహేంద్రవరం,తెలంగాణ దిశ:**

ఇసుకఆన్‌లైన్‌లోనే కాదు.. ఆఫ్‌లైన్‌లోనూ పొం దవచ్చు.. ఇదీ అధికారుల మాట. ఆన్‌లైన్‌లో చూస్తే ఆయా ర్యాంపుల్లో ఇసుక నిల్ అంటూ చూపిస్తోంది. రేవుల్లో మాత్రం భారీ లారీల్లో పెద్ద మొత్తంలో తరలిపోతోంది. ఆఫ్‌లైన్‌లో రేవు వద్ద ఇసుక కోసం వెళ్తున్న సామాన్యులు ఇదేంటని ప్రశ్నిస్తే.అదంతే..!అనే సమాధానం ఎదురవు తోంది. ఇంటి అవసరాలకు రోజుకులారీ, రెండు లారీలకు మించి ఇసుకఅవసరం ఉండదు. అలాంటిది ఆఫ్‌లైన్ పేరిట అవకాశంతో రేవుల్లో ఏకమొత్తంగా 20 టన్నుల లారీలు ప్రత్యక్షమవుతున్నాయి. గాయత్రీర్యాంపులో పలు భారీ లారీల్లో ఇసుక తరలిపోయింది. 20టన్నుల ఏకమొత్తంలో బుక్ చేసినట్లు బిల్లులు చూపిస్తున్నారు. అక్కడకు వచ్చిన సామాన్యుడికి మాత్రం.. లారీ ఇసుక కూడా లేదనే సమాధానం సిబ్బంది నగరానికి చెందిన సత్యనారాయణ ఇంటి పనుల నిమిత్తం ఇసుక కోసం ఆన్‌లైన్‌లో ప్రయత్నాలు చేస్తున్నారు. ఎక్కడా దగ్గర్లో ర్యాంపుల్లో ఇసుక చూపించడం లేదు. దీంతో రేవుల్లో చూద్దామని గాయత్రీ ర్యాంపునకు వెళితే అక్కడ భారీ లారీలతో ఇసుక తరలిపోతోంది. అవాక్కయిన ఆయన ర్యాంపు వద్ద రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. ఇసుక ఆఫ్‌లైన్‌లో లేదని, కేవలం ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవాలని సమాధానం ఇచ్చారు. అక్కడే ఆన్‌లైన్‌లో బుక్ చేసేందుకు ప్రయత్నిస్తే గాయత్రీ ర్యాంపులో ఇసుక ఉన్నట్లుచూపించడం లేదు. ర్యాంపుల నుంచి మాత్రం లారీలతో తరలిపోతోంది. నగరానికి చెందిన మధు ఇసుక కోసం రెండు వారాలుగా తిరుగుతున్నారు. గాయత్రీర్యాంపులో తవ్వకాలు జరుగుతున్నాయని తెలుసుకుని వెళ్లారు. ముందుగా బుక్ చేసుకుని రావాలని సిబ్బంది నుంచి సమా ధానంఎదురైంది. ఆన్‌లైన్‌లో బుక్ చేద్దామంటే అవ్వక.. ఆఫ్‌లైన్‌ఇవ్వక.. ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎందుకిలా? ఇసుక ర్యాంపుల విషయంలో అంతా అయోమయంగా మారింది. ధవళేశ్వరం, గాయత్రీ ర్యాంపులు,కోటిలింగాల రేవులో కొన్నింటికి ప్రస్తుతానికి అను మతులు లభించాయి. దీంతో తవ్వకాలు ఆరంభమయ్యాయి.

# నేతల మేతకే నిధులు..!



**సూళ్లూరుపేట,తెలంగాణ దిశ:**

చెరువులు, కాలువలకు, పొర్లుకట్టలకు గండ్లు పడ్డాయి. వీటికి తక్షణ మరమ్మతులు చేసేందుకు ప్రభుత్వం ఎఫ్‌డీఆర్ కింద రూ.కోట్లు మంజూరు చేసిందికొన్ని పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. మరికొన్ని చోట్ల చేస్తున్నారు. అయితే ఈ పనుల్లో నాణ్యత నేతిబీర చందంగా మారింది. పలుచోట్ల ఎఫ్‌డీఆర్ పనులు 'మమ' అనిపించారు. జలవన రుల శాఖ పర్యవేక్షణ నామమాత్రం కావడంతో నేతల మేతకే నిధులు పందేర మైనట్లు సమాచారం. గతేడాది డిసెంబరులో మిగ్‌జాం తుపాను జిల్లాను ఛిన్నాభిన్నం చేసింది. సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం మండలాల్లో 75 వరకు సాగునీటి వనరులు దెబ్బతిన్నాయి. ఇందులో చెరువులు, కాలువలు, కాళంగి పొర్లు కట్టలు ఉన్నాయి.

మేజర్‌గా మూడు మండలాల పరిధిలో 16 వరకు ధ్వంసమయ్యాయి. మిగిలిన వాటికి కొంతమేర గండ్లు పడ్డాయి. నెర్రికాలువకు ఏడు చోట్ల,కాళంగి పొర్లుకట్టకు ఐదు ప్రాంతాల్లో గండ్లు ఏర్పడ్డాయి. నాయుడుపేట, సూళ్లూరుపేట సబ్ డివిజన్‌లో జల వనరుల శాఖ రూ.7.75 కోట్లతో ప్రతిపాదనలు పంప డంతో సార్వత్రిక ఎన్నికలకు ముందు నిధులుమంజూరయ్యాయి. సూళ్లూరుపేట,తడ,దొరవారిసత్రం మండలాల్లో చెరువులు, కాలువలు, పొర్లు కట్టలకు తాత్కాలిక మరమ్మ తులు చేపట్టారు.బిల్లులు వస్తాయో లేదోననే భయంతో వైకాపానేతలు ఈపనులు చేసేందుకు ఆసక్తి చూపలేదు.కొందరు ధైర్యం చేసి అధికారులను మచ్చిక చేసుకొని కొన్నిపనులు చేశారు. ఇందులో నామినేషన్ కింద రూ.4.90లక్షల వరకుఅంతకు పైన వాటికి టెండర్లు పిలిచారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నేతలు ఎఫ్‌డీఆర్ పనులపై దృష్టి పెట్టారు.ఈపనుల్లో నాణ్యత అరకొరగానే ఉంది.

# కాటన్ కట్టడానికి తూట్లు..!?

**రాజమహేంద్రవరం,తెలంగాణ దిశ:** ఉభయ గోదావరి జిల్లాల్లో సుమారు 10లక్షల ఎక రాలను సస్యశ్యామలం చేస్తున్న ధవళేశ్వరం ఆన కట్ట భద్రతపై నీలినీడలు కమ్ముకుంటున్నా యి. కాటన్ మహాశయుడు నిర్మించిన ఈ అద్భుత కట్టడం కనీస నిర్వహణను గత అయిదేళ్లలో జగన్ సర్కారు పట్టించుకోలేదు. దీనికి అక్రమార్కులూ తోడయ్యా రు. బ్యారేజీ గేట్లకు తూట్లు పొడుస్తూ రొయ్య సీడ్ అపహరిస్తున్నారు. ఆనకట్ట గేట్ల వద్ద రొయ్య విత్తనాల సేకరణ నిబంధనకు విరుద్ధం. బ్యారేజీ గేట్లకు కొందరు రంధ్రాలు చేసి గొట్టాలు అమర్చి ఈ పని చేస్తున్నారు. విజ్జేశ్వరం నుంచి ధవళేశ్వరం వరకుఉన్న గోదావరి నాలుగు పాయల్లో రోజుకు వెయ్యి లీటర్లకుపైగా ఈ విత్తనా లు సేకరిస్తున్నట్లు అంచనా. లీటరు ధర సుమారు రూ.300 ఉండటంతో గిరాకీ ఉన్న ప్రాంతాలకు తరలిస్తున్నారు. బొబ్బర్లంకలో మత్స్యశాఖ కార్యాలయం ఉన్నా దృష్టిపెట్టడంలేదు. ఇప్పటికే గేట్లు తుప్పుపట్టి ప్రమాదకరంగా ఉన్నాయి. వీటికి తోడు రంధ్రాలు చేస్తుండడంతో జలాలు వృథాగా పోతున్నాయి. రబీ పంట కాలంలో గోదావరికి నీటి లభ్యత తక్కువగా ఉన్నప్పుడు ఈ జలాలు ఎంతో కీలకం. ఫలానా నంబరు గేటు వరకు తమదంటూ సరిహద్దులు నిర్దేశించుకుని దందా సాగిస్తున్నారు. గతంలోబొబ్బర్లంక,ధవళేశ్వరం రహదారుల మధ్య వివాదం ఏర్పడి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తగా పోలీసులు జోక్యం చేసుకున్నారు. పటిష్ఠ నిఘాకు సీసీ కెమెరాలు పెడతామని చెప్పినా ఆ దిశగా చర్యలు లేవు. ప్రస్తుతం వరద తగ్గడంతో బ్యారేజీ వద్ద నిత్యం 100 మంది వరకు దందా సాగిస్తున్నట్లు జలవనరులశాఖ అధికారులు గుర్తించారు పాయల్లో రోజుకు వెయ్యి లీటర్లకుపైగా ఈ విత్తనాలు సేకరిస్తున్నట్లు అంచనా. లీటరు ధర సుమారు రూ.300 ఉండటంతో గిరాకీ ఉన్నప్రాంతాలకు తరలిస్తున్నారు. బొబ్బర్లంకలో మత్స్యశాఖ కార్యాలయం ఉన్నా దృష్టిపెట్టడంలేదు.వైకాపా పాలనలో నాయకుల జోక్యంతోదోపిడీకి అడ్డుకట్టపడలేదు. ఇప్పుడైనా దృష్టిసారిస్తే మేలన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# పీహెచ్‌సీల్లోనే గర్భిణులు, బాలింతలకు వైద్యసేవలు..?

**శాంతిపురం,తెలంగాణ దిశ:** ప్రస్తుతం గర్భిణులు, బాలింతలకు వైద్యం అందాలంటే ఏరియా,జిల్లా వైద్యశాలలకు వెళ్లాల్సిందే. ఆపరిస్థితిని మార్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నడుం బిగించాయి. గ్రామీణ ప్రాంతాల్లోని పీహెచ్‌సీల్లోనే వైద్యసేవల విస్తరణకు శ్రీకారం చుట్టాయి. వైద్యశాలలకు అనుసంధానంగా బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లు ఏర్పాటవుతున్నాయి. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో 166 యూనిట్ల స్థాపనకు 2021–22 ఆర్థిక సంవత్సరంలో ఎన్‌హెచ్‌ఎం– 15వ ఫైనాన్స్ నిధుల ద్వారా రూ.83 కోట్లను కేంద్రం కేటాయించింది. చిత్తూరు జిల్లాలో శాంతిపురం, పాలసముద్రం, విజయపురం, తవణంపల్లె, ఐరాల, చౌడేపల్లె, బైరెడ్డిపల్లె, గుడిపాల, తిరుపతి జిల్లాలో బాలాయపల్లి, డక్కిలి, పెళ్లకూరు, దొరవారిసత్రం, నాగలాపురం, పిచ్చాటూరు, పాకాల, వడమాలపేట పీహెచ్‌సీలకు బీపీహెచ్‌యూలు అందుబాటులోకి రానున్నా యి. 16పీహెచ్‌సీలకు అనుబంధంగా బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేశారు. ప్రస్తుతం చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఎనిమిది చొప్పున ఆస్పత్రుల్లో నూతన భవనాలు, వసతుల ఏర్పాటుకుఒక్కో భవనానికి రూ.50లక్షల చొప్పున రూ.8 కోట్ల మంజూర య్యాయి.ఆ నిధులతో భవన నిర్మాణాలు చేపడుతున్నారు.




# పిఠాపురం ఉప్పాడ రైల్వే గేటు వద్ద ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం..!

**కాకినాడ,తెలంగాణ దిశ:** ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పిఠాపురం నియోజక వర్గంపై పెద్దగా దృష్టి పెట్టడం లేదనిపిస్తుంది. అన్నీ తెలిసి మౌనంగా ఉంటున్నారా? లేక వాటంతట అవే సర్దుకుంటాయని భావిస్తున్నారో తెలియదు కానీ పవన్ కల్యాణ్‌మౌనం మాత్రం పిఠాపురం టీడీపీ నేతలకు ఎక్కడో కాలుతున్నట్లే కనపడుతుంది. వరసగా జరుగుతున్న ఘటనలు చూస్తుంటే పవన్ కల్యాణ్ కు అన్నీ తెలిసి జరుగుతున్నాయని అనుకోవాలని తెలుగు తమ్ముళ్లు భావిస్తుంటే, పవన్ వస్తే అంతా సెట్ రైట్ అవతుందని జనసైనికులు చెబుతున్నారు. అసలు పిఠాపురం నియోజకవర్గాన్ని ఎందుకు జనసేన నేతలు ఇంత కాంట్రవర్సీతో కొని తెచ్చుకుంటున్నారన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. మీడియా సమావేశంలో మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ పిఠాపురం అంటేపవన్ కల్యాణ్ అడ్డా అని అనడం, అక్కడ మరో నేతకు అవకాశం లేదని చెప్పడం వివాదంగా మారింది. నాదెండ్ల మనోహర్ అలాంటి వ్యాఖ్యలు చేశారంటే పవన్ కల్యాణ్ కు తెలియకుండా చేశారనిఅ నుకోలేం. అందులో పవన్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజ కవర్గం కావడంతో ఏం మాట్లాడినా జనసేన నేతలు ఆచితూచి మాట్లాడ తారు. నాదెండ్ల మనోహర్ పవన్ కల్యాణ్ అడ్డా పిఠాపురం అనడంతో వర్మతో పాటు అనేక మంది టీడీపీ నేతలకు కొంత ఇబ్బందికరంగా మారింది. తర్వాత ఆవిర్భావ సభలోనూ నాగబాబు చేసిన వ్యాఖ్యలు మరింత ఆజ్యాన్ని పోశాయి. పిఠాపురంలో పవన్ కల్యాణ్ గెలుపునకు పవన్ ఒక కారణమయితే, జనసేన క్యాడర్ మరో కారణమని, ఎవరైనా తామే పవన్ విజయానికి కారణమని భావిస్తే వారి ఖర్మ అని చేసిన వ్యాఖ్యలు వర్మతో పాటు టీడీపీ స్థానిక నేతల్లో గునపాలు దిగినట్లయిం ది. దీంతో పాటుఅదే సభలో పవన్ కల్యాణ్ కూడా టీడీపీని అధికారం లోకి తెచ్చామని చెప్పి మరింత వివాదానికి తావిచ్చారు. అప్పటి నుంచి పిఠాపురం నియోజకవర్గంలో ఇటు టీడీపీ,అటు జనసేన నేతలు, క్యాడర్ మధ్య పొసగడం లేదన్నది యదార్థం. కానీ రెండు పార్టీల అగ్రనేతలు పిఠాపురం లో జరుగుతున్న విషయాలను పట్టించుకోకపో వడంతో రోజురోజుకూ ముదురుతున్నాయి. తాజాగా పిఠాపురం జనసేన ఇన్ ఛార్జి మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిని టీడీపీ క్యాడర్ అడ్డుకుంది. నియోజకవర్గంలో ఆర్వో ప్లాంట్ ప్రారంభం సందర్భంగా ఇరు పార్టీల కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. తమ నేత వర్మకు ఈకార్యక్రమానికి ఆహ్వానం అందకపోవడం వల్లనే టీడీపీ శ్రేణులు బరస్ట్ అయ్యారంటున్నారు. ఇలా పిఠాపురంలో రెండు పార్టీల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమంటుంది. కానీ పవన్ కల్యాణ్ మాత్రం విభేదాలను మాపే ప్రయత్నం చేయకపోవ డం కూడా టీడీపీ నేతలకు మరింత ఆగ్రహాన్ని తెప్పిస్తుంది. ఇంత జరుగుతున్నా తమ పార్టీ నేతలకు, క్యాడర్ కు సర్దిచెప్పాల్సిన పవన్ మౌనం పాటించడం వెనక వర్మను సైడ్ చేయాలన్న లక్ష్యమే కనిపిస్తుం దన్న అభిప్రాయం పిఠాపురం టీడీపీ నేతల్లో మరింత బలపడుతుంది. మరి ఈ వివాదం ఎటు దారి తీస్తుందన్నది చూడాలి.

వరుస సమీక్షలు: పిఠాపురం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని, మౌలిక వసతుల కల్పన విషయంలో చురుగ్గా వ్యవహరించాలని అధికారులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. పిఠాపురం నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు, పిఠాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (పాడా) డైరెక్టర్ పర్యటించి అభివృద్ధి పనులపై సమీక్షించారు. తమ పర్యటన వివరాలను ఉప ముఖ్యమంత్రికి తెలియచేశారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నిధులతో చేపడుతున్న రహదారి పనులు, ఉపాధి హామీ కార్యక్రమాల అమలుపై పురోగతి నివేదికలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని గ్రామాలు, పిఠాపురం మున్సిపాలిటీ, గొల్లప్రోలు నగర పంచాయతీల్లో తాగు నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఈ వేసవి సమయంలో నీటి సరఫరాకు ఎలాంటి అంతరాయాలు ఉండకూడదని, సమ్మర్ స్టోరేజి ట్యాంక్స్ దగ్గర తనిఖీలు చేయాలన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి వివిధ పథకాల ద్వారా నిధులు సమకూరుస్తున్నాము. వాటిని సద్వినియోగం చేసి ప్రజలకు మేలు చేసే బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని పవన్ తెలిపారు. అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి. ప్రతి వారం ఈ పనులపై సమీక్ష చేపడతాను. అధి కారులు క్షేత్రస్థాయి పురోగతిని నిశితంగా పరిశీలించాలి. పనుల నాణ్యత ప్రమాణాలను పరిశీలించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. తన కార్యాలయ దృష్టికి వచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు ప్రత్యేక వ్యవస్థ పని చేస్తోందని..విద్యుత్ అంతరాయ సమస్య ఉందని తెలియగానే టిడ్కో గృహాల దగ్గర రూ.3 కోట్లతో 5 ఎం.వి.ఎ సామర్థ్యంతో కొత్త సబ్ స్టేషన్ పనులు చేపట్టామమన్నారు. అమృత్ 2.0 ద్వారా పిఠాపురం పట్టణంలో తాగు నీటి సమస్యలు పరిష్కరించేందుకు ఇప్పటికే పురపాలక శాఖ అధికారులతో సమీక్ష చేశామని పిఠాపురం ఉప్పాడ రైల్వే గేటు వద్ద ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపగలిగామమన్నారు. రూ.59.7 కోట్లు నిధులు మంజూరయ్యాయి. ఉపాధి హామీ పథకంలో రూ.40.2 కోట్లతో 444రోడ్డు పనులు చేపట్టాము. అదే విధంగా 431 గోకులాలు పిఠాపురం నియోజకవర్గానికి ఇచ్చాము. పిఠాపురంలో ప్రభుత్వ ఆసుపత్రిని సి.హెచ్.సి. నుంచి ఏరియా ఆసుపత్రి స్థాయికి పెంచాము. అందుకు అనుగుణంగా రూ.38.32 కోట్లు నిధులు వచ్చాయి. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ ఏ విధంగా చూపుతుందో తెలిపేందుకు ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి నేతృత్వంలోని కేంద్రం ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధులు సమకూరుస్తోంది. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మార్గదర్శకత్వంలో వాటిని సద్వినియోగపరుస్తున్నాము. ఈ క్రమంలో అధికారులు,ఉద్యోగులు సానుకూల దృక్పథంతో పని చేస్తే సత్ఫలితాలు వస్తాయన్నారు.నియోజకవర్గంలో శాంతిభద్రతల అంశంపై ప్రత్యేక సూచనలుచేశారు. పిఠాపురం నియోజక వర్గపరిధిలో పోలీసింగ్ వ్యవహారంపై పత్రికల్లో వచ్చిన కథనాలను ఊటంకిస్తూ, నాలుగు పోలీస్ స్టేషన్లలో ఉన్న పరిస్థితిపై ఇంటెలిజెన్స్ నివేదిక తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవినీతికి పాల్పడుతున్నపోలీసు అధికారుల మూలంగాశాఖ చులకన అవుతోందన్నారు. ప్రజలను ఇబ్బందిపెట్టే నేరస్తులనే కాదు, వారికి అండగా ఉండే నాయకులను, పోలీసులను కూడా ఉపేక్షించకూడదన్నారు. తన దృష్టికి వచ్చిన కొన్ని అంశాలను వివరించి వాటిని సత్వరమే జిల్లా పోలీసు అధికారులకు తెలియచేయాలని తన కార్యాలయ అధికారులను ఆదేశించారు.



# లక్ష్యాల సాధనపై గురి..!

ఆత్మవిశ్వాసం.. సాధించగలమన్న నమ్మకాన్ని ఇస్తుది. ముందుకు నడిచేలా దన్నుగా నిలుస్తుంది. వ్యక్తిగత విషయాల్లోనూ, వృత్తిలోనూ ఆత్మవిశ్వాసంతో తీసుకునే నిర్ణయాలు, చేసే పనుల్లో మంచి ఫలితాలు వస్తాయి. ఆత్మవిశ్వాసం ఉన్నప్పుడే ఇతరులతో సత్సంబంధాలు కొనసాగించగలరు. కొత్త విషయాలను నేర్చుకోవటానికి, సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండగలరు. కానీ, కొంతమంది ఎలాంటి ప్రయత్నమూ చేయకుండానే ముందుగానే బెంబేలెత్తిపోతుంటారు. మరిఅలాంటివారు ఆత్మవి శ్వాసం పెంచుకోవటానికి కొన్ని మార్గాలు, పద్ధతులు ఉన్నాయి.

ప్రపంచంలో ఎవ్వరికైనా రోజులో ఉండేది 24 గంటల సమయమే! కొందరు ఆ సమయాన్నే ప్రణాళికా బద్ధంగా ఉపయోగించుకొని, అనుకున్నవి సాధిస్తారు. మరికొందరు అలసత్వం,అశ్రద్ధ వల్ల కెరీర్ గానీ,ఇతరత్రా వృత్తులు, ఉద్యోగాల్లో వెనుకబడి ఉంటారు. ఇతరత్రా కారణాలేమైనా ఆత్మవిశ్వాసం లేకపోవటం కూడా ఎంచుకున్న రంగంలో వెనుకబడిపోవటానికి ఒక కారణం. ఇదిగో.. ఇలా సాగితే మంచి ఫలితాలు సాధించవొచ్చు.

**ఫెయిల్యూర్‌ను ఆహ్వానించండి:** ఆటల్లోనూ, జీవితంలోనూ గెలుపు, ఓటములు సహజం. గెలుపు వచ్చినప్పుడు ఆడంబరాలకు పోయి, ఓటమి వచ్చినప్పుడు కృంగిపోతే జీవితంలో నైరాశ్యం ఏర్పడుతుంది.అందుకే గెలుపుఓటములను సమానంగా తీసుకోవాలి. ఓట మికి కారణాలను విశ్లేషించుకోవాలి.వాటిని పునరావృతం కాకుండా ముందుకు సాగితే జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించుకోవచ్చు.

**నైపుణ్యం పెంచుకోవాలి :**

ప్రతి ఒక్కరూ తమ సామర్థ్యాలను పెంచు కోవటానికి ప్రయత్నించాలి. ఉన్న సామర్థ్యాలకు పదును పెట్టుకో వటం, టెక్నాలజీ పరంగా వస్తున్న సరికొత్త అంశాలను నేర్చుకోవటం ద్వారా సామర్థ్యాలను పెంచుకోవాలి. గతంలో ఉన్న స్కిల్స్‌ను అప్‌డేట్ చేసుకోవటం ద్వారా కొత్త నైపుణ్యాలు అలవడతాయి.



**ఆత్మవిశ్వాసంతో ఉండాలి:** చిన్న చిన్న విషయాలకు కూడా భయపడితేజీవితంలో ఎదగటం కష్టం. ఏదైనా పని లేదా ప్రాజెక్టుకి మిమ్మల్ని నాయకత్వం వహించమని అడిగినప్పుడు ధైర్యంగా ముందుకెళ్లాలి. ఆచితూచి మసలటం అవసరమే!కానీ, భయపడి బాధ్యతలు స్వీకరించకపోవటం ఎదగటానికి అడ్డంకి అవుతుంది. భయం కొంతమేరకుఉండటం అనేది సామర్థ్యాన్ని పెంచుకోవటానికి కొంతవరకూ దోహదపడుతుంది. వరుసఫెయిల్యూర్స్ ఉన్నా మనపై మనకు విశ్వాసం ఉండదు. ఒక్కసారి మనలో విశ్వాసం పెరిగితే చేయలేమన్న భావన తుడిచిపెట్టుకుపోతుంది.

**ఆశావక దృక్పథం అవసరం:** మనపై మనకు ముందుగా నమ్మకం ఉడాలి. ప్రతి దానికీ ఇది చేయగలనా? లేదా? అనే అనుమానం, భయం,ఆందోళన వంటివి మనల్ని వెనక్కినెట్టేస్తాయి. నేను చేయగలను. చేస్తాను అనే ఆశావహ దృక్పథంతో ఉంటే ఆత్మ విశ్వాసం పెరుగుతుంది. భయాల స్థానంలో చేయాలన్న ఆశ, ఆనం దం, సానుకూలతలను నింపితే మీలో కాన్ఫిడెన్స్ పెరుగుతుంది.

**మార్చుకుంటేనే విజయం:** ముందుగా అపనమ్మకం వీడాలి. అందరం ఏదో ఒక సందర్భంలో తప్పులు చేస్తుంటాం. అలా చేయటం వల్లే చాలా విషయాలను నేర్చుకోగలుగుతాం. కొన్ని మార్చుకోలేని వాటిని అంగీకరించి వాటిని ఎలా పాజిటివ్‌గా మార్చుకుంటే సక్సెస్‌ను అందుకోగలం. తెలిసిన లోపాలను సమీక్షించుకుని ముందుకు సాగితే విజయాన్ని సాధించగలం.

**పోలిక వద్దు:**ప్రతిఒక్కరిలో ఏదోఒక ప్రతిభ దాగేఉంటుంది. ఎవరి ప్రత్యేకత వారిది. ఉన్న ప్రతిభకు మరింత పదును పెట్టడం ద్వారా మనపనిచేసే రంగంలో నిపుణత సాధించొచ్చు. మనల్ని మనంపూర్తిగా,మరింతలోతుగాఅర్థచేసుకోవాలి.అప్పుడే మనబలాలు,బలహీనతలు,కలలు,అవసరాలు, కోరికలు,లక్ష్యాలన్నీతెలుస్తాయి. ఇతరుల్లోమంచిని మాత్రమే తీసుకుని చెడును వదిలేయాలి. ప్రతి విషయానికి ఇతరులతో పోల్చుకోవటం మంచిది కాదు.

**సామాజిక స్పృహ ఉండాలి:** ఎవ్వరికి వారే తమ వ్యక్తిగత జీవితం, అభివృద్ధి గురించి ఆలోచించటం మాని కొంతమేరకైనా సామాజిక అంశాలపై దృష్టి సారించాలి. తద్వారా పౌరుడిగా తన బాధ్యతను నెరవేర్చిన వారంఅవుతాం. మన వృత్తి, ఉద్యోగం,వ్యాపారం ఇలా రంగంలో ఉంటే ఆ రంగంలో తన బాధ్యతను నెరవేరుస్తూ సమాజం పట్ల బాధ్యత ఉండటం ఎంతైనా మంచిది.

**విజయాలను రాయండి :** ఊరకే కబుర్లతో కాలక్షేపం చేయకుండా, సామాజిక మాధ్యమాలకే పరిమితం కాకుండా ప్రతిఒక్కరూ తమ పట్లకొంతఅవగాహన పెంపొందించుకోవాలి.ఉదయం నిద్ర లేచిన దగ్గరనుంచి ఆనందంగా ఉండాలి.ఇప్పటివరకూసాధించిన విజయాలను ఒక చోట రాసుకోవటం మేలు.దీనివల్ల సెల్ఫ్ కాన్ఫిడెన్స్ పెరుగుతుందని కొన్ని సైన్స్ పరిశోధనల్లో వెల్లడైంది. మీరు బాధలో ఉన్నప్పుడు ఇలా సాధించినవి చదువుతూ ఉండండి.

**లక్ష్యాల సాధనపై గురి:** ప్రతి ఒక్కరూ తాము ఎంచుకున్న లక్ష్యాల సాధనకుప్రణాళికా బద్ధమైన కృషి చేయాలి.నిరంతర శ్రమ, లక్ష్యసాధనకు అవసరమైన ప్రయత్నాలు లక్ష్యం చేరే వరకూ కొనసాగించాలి.ప్రయత్నం లేకుండా విజయం రాదు.లక్ష్యం పెద్దదని భావించకుండా నిరంతర ప్రయత్నంతో సాధించొచ్చు.

**మంచి అలవాట్లూ ముఖ్యమే :**

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటేఅనారోగ్యం పాలవ్వకుండా ఉంటాం. మంచి నిద్ర కూడాశరీరాన్ని అలసట నుంచి కాపాడుతుంది.రోజంతాహ్రరీ బర్రీగాగడపటం కంటే కాస్త ప్రశాంతంగా కొద్ది సమయమైనా గడిపేలా చూసుకోవాలి. అస్తమానంసోషల్ మీడియాలో ఉండకుండా కంటికి ప్రశాంతత ఇవ్వాలి. నిద్రకు ఉపక్రమించే మందు ఎలాంటి ఒత్తిడి, టెన్షన్లు లేకుండా చూసుకోవాలి.

# షరతులు పెట్టలేదు

‘మనోజ్ఞ చిన్నప్పటి నుంచి ఒక లక్ష్యం ఏర్పరచుకుని చదివేది. అయితే మెయిన్ పరీక్షలప్పుడు అందరు విద్యార్థుల్లాగానే తను కూడా విపరీతమైన ఒత్తిడిని ఎదుర్కొంది.

ఆ సమయంలో మేమిద్దరం తనని ఏమీ అనేవాళ్లం కాదు. గట్టిగా అరవడం,కోప్పడడం వంటివి కూడా చేసేవాళ్లం కాదు. ర్యాంకు తెచ్చుకోవాలని కూడా షరతులు పెట్టలేదు’ అని చెబుతున్న పద్మజ పిల్లల చదువుల కోసం తన కెరియర్ వృద్ధిని కూడా త్యాగం చేశారు. పిల్లలు ఉన్నత విద్య అభ్యసించేటప్పుడు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నప్పుడు పిల్లలతో పాటు ఇంట్లోనే ఉండేవారు.

పరీక్షల వేళ.. పిల్లలపై ఉండే ఒత్తిడి అంతా ఇంతా కాదు. పైకి కనిపించకపోయినా తల్లిదండ్రులది కూడా అదే పరిస్థితి. ఈ వాతావరణాన్ని అనుకూలంగా మార్చుకోవడం ఎలా? పిల్లలు పరీక్షల్లో బాగా రాణించాలంటే ఏం చేయాలి? వంటి ఎన్నో ప్రశ్నలకు సమాధానాలు ఇప్పుడు తెలుసుకుందాం. ఇటీవల జెఇఇ టాపర్‌గా ఆంధ్రప్రదేశ్ నుంచి సాయి మనోజ్ఞ గుత్తికొండ పేరు మార్మోగిపోవడం తెలిసిందే. తను సాధించిన ఈ విజయం వెనుక, మనోజ్ఞ తల్లి పద్మజ కృషి ఎంతో ఉంది. కూతురుపై చదువు ఒత్తిడి పడకుండా ఆ అమ్మ ఏం చేశారు? టీనేజీ కూతురుతో ఎలా నడుచుకున్నారు?

గుంటూరుకు చెందిన మనోజ్ఞ జెఇఇలో దేశంలో వందశాతం ఉత్తీర్ణత సాధించిన 14 మంది విద్యార్థుల్లో ఒకరు. మొత్తంగా 12.58 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్ష రాశారు. మనోజ్ఞకి లెక్కలు, కెమిస్ట్రీలో వందకి వంద మార్కులు వచ్చాయి. చదువులో చురుకుగా ఉండే మనోజ్ఞ 10వ తరగతిలో 600కి 588, ఇంటర్‌లో 470కి 466 మార్కులు తెచ్చుకుంది. తను ఈ ప్రతిభ సాధించడం వెనుక తండ్రి కిషోర్, తల్లి పద్మజ కృషి ఎంతోవుంది. ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజీ అసోసియేట్ ప్రొఫెసర్‌గా కిషోర్, ప్రైవేట్ హాస్పటల్ అడ్మినిస్ట్రేటర్‌గా, పోషకాహార నిపుణురాలిగా పద్మజ విధులు నిర్వర్తిస్తున్నారు. తల్లిదండ్రులిద్దరూ తీరిక లేని పనిగంటల ఒత్తిడితో ఉన్నా కూతురు మనోజ్ఞపై ఆ ఒత్తిడి పెట్టలేదు. ఈ పరిస్థితిని తాము ఎలా అధిగమించారో పద్మజ ఇలా చెబుతున్నారు.

సోషల్‌మీడియా ఖాతాలు లేవు: ఈ రోజుల్లో పిల్లలు సోషల్ మీడియాకి బాగా అలవాటు పడిపోతున్నారు. ఈ పరిస్థితి గురించి కూడా పద్మజ మాట్లాడారు. ‘ప్రపంచమంతా సోషల్ మీడియాలో మునిగితేలుతుంటే మా ఇంట్లోకి మాత్రం అది రాలేదు. చాలా కఠినంగా ఈ నిర్ణయం తీసుకున్నాం. పదో తరగతి చదివేటప్పుడు మనోజ్ఞ ఇన్‌స్టా ఖాతాని ఉపయోగించేది. ఇది సరైన వయసు కాదని తనకి చెప్పాం. వెంటనే దాన్ని రద్దు చేసింది’ అని చెప్పారు.

ఈ పరిస్థితిని పద్మజ ఇంకాస్త వివరంగా ఇలా చెప్పారు : ‘టీనేజ్ పిల్లలున్న ఇళ్లల్లో అన్నింటికీ ఆంక్షలు పెడుతున్న తల్లిదండ్రులను పిల్లలు శత్రువులుగా చూస్తారు. మా ఇంట్లో కూడా ఆ పరిస్థితి ఎదురైంది. మనోజ్ఞ నా మాట కంటే వాళ్ల నాన్న, అన్న మాట ఎక్కువగా వినేది. ఆ పరిస్థితిని అర్థం చేసుకున్న నేను తనని తిట్టడం మానేశాను. తను చెప్పేది వినడం మొదలుపెట్టాను. క్రమంగా తన దృక్పథం నాకు తెలిసింది. ఆ తరువాత తను నా మాటలు వినడం ప్రారంభించింది. నా ఆందోళనలను అర్థం చేసుకుంది. అప్పుడు నేను మనోజ్ఞతో ఒకటే చెప్పాను. నువ్వు ఫోను ఉపయోగించుకో. అయితే దానికంటూ ఓ సమయం కేటాయించు. ఎప్పుడు ఆపాలో నువ్వే నిర్ణయించుకో. చదువుపై దృష్టి పెట్టు అని చెప్పాను’ అంటున్న పద్మజ మాటలు ఎందరి తల్లులకో మార్గనిర్దేశం.

టీనేజి పిల్లలతో ఎలా వ్యవహరించాలో పద్మజ మాటలని బట్టి అర్థం చేసుకోవచ్చు. క్రమశిక్షణ వాతావరణాన్ని సమతుల్యం చేయడం ప్రతి ఒక్క కుటుంబం ఆచరించాలి. దీనిపై పద్మజ ఇలా అంటున్నారు. ‘మేము స్క్రీన్‌లపై ఎక్కువ కాలం గడిపేవాళ్లం కాదు. విరామ సమయంలో ఒకరితో ఒకరు మాట్లాడుకోవడానికి సిద్ధపడేవాళ్లం.



ఆదివారాల్లో మనోజ్ఞ 6 నుంచి 8 గంటలు చదివేది. మిగిలిన సమయంలో టీవీ చూసేది, బయటికి వెళ్లేది. విశ్రాంతి తీసుకునేది.

చదువు భారం పడకుండా : పిల్లలపై చదువు భారం పడకుండా ఉండాలంటే ఏం చేయాలో కూడా పద్మజ చెబుతున్నారు. ‘మనోజ్ఞని ఉదయం 5 గంటలకి నిద్ర లేపేదాన్ని. ప్రశాంతమైన ఆ సయమం పిల్లల మానసిక ఆరోగ్యాన్ని చాలా ప్రభావితం చేస్తుంది. రోజంతా 12 నుంచి 14 గంటలు అధ్యయనం చేయడానికి కావాల్సిన శక్తిని ఇస్తుంది. ఒత్తిడి లేకుండా చదవమని నేను పదేపదే తనకి చెప్పేదాన్ని. ఎప్పుడైనా అలసటగా ఉంటే ఒక 10 నిమిషాలు కళ్లు మూసుకొని ప్రశాంతంగా ఉండమని అనేదాన్ని. అలాగే చేసేది.

ఇష్టంగా చదవమని అమ్మ చెప్పేది.. : సాయి మనోజ్ఞ

రెండు నెలల క్రితం అందరిలానే నేను కూడా పరీక్షలకి సిద్ధమయ్యాను. నాపుస్తకాల టేబుల్‌పై పుస్తకాలు ముందేసుకుని కూర్చొనేదాన్ని. ఫార్ములాస్,క్లిష్టమైనసమస్యలపై ఎన్నోసార్లు అధ్యయనంచేశాను. మాక్ టెస్టుల్లో మంచి మార్కులు వచ్చాయి. అయినా చివరి పరీక్షకి విపరీతమైన ఒత్తిడిని అనుభవించాను. అయితే అమ్మ చిన్నప్పటి నుండి ఒకటే చెప్పింది. ‘ఇష్టంగా చదవమంది. కష్టం అనిపించినప్పుడు విశ్రాంతి తీసుకోమంది’. నేను అది తు.చ తప్పకుండా పాటించాను.



## రోజూ తేనెను తింటే ఎన్ని లాభాలు తెలుసా..?

మనకు అనేక అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. కారం, మసాలాలు అధికంగా ఉండే ఆహారాలను తినకూడదు. ఒక వేళ తింటే జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా అసిడిటీ, కడుపులో మంట వస్తుంటా యి. ఇవే కాకుండా పలు ఇతర అనారోగ్య సమస్యలు కూడా మనకు వస్తుంటాయి. అందువల్ల సీజన్‌కు తగినట్లుగా మనం ఆహారాలను తింటూ ఉండాలి. మనం తినే ఆహారాలు మన ఆరోగ్యాన్ని పరిరక్షించేవి కూడా అయి ఉండాలి. దీంతో ఓవైపు అనారోగ్య సమస్యలను తప్పించుకుంటూనే మరోవైపు పోషకాలను కూడా పొందవచ్చు. ఇక వేసవిలో తీసుకోవాల్సిన ఆ హారాల్లో తేనె కూడా ఒకటి. వేసవిలో మన శరీరం సహజంగానే వేడికి గురవుతుంది. దీని బారి నుంచి తప్పించేందుకే కాక ఈ సీజన్‌లో తేనెను తీసుకోవడం వల్ల మనం అనేక ప్రయోజనాలను పొందవచ్చు. వేసవి కాలంలో రోజూ తేనెను ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. తేనె మన శరీరాన్ని చల్లబరుస్తుంది. ఒక గ్లాస్ నీటిలో కాస్త తేనె కలిపి తాగితే శరీరంలోని వేడి బయటకు పోయి శరీరం చల్లగా మారుతుంది. వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎండ దెబ్బ తగలకుండా జాగ్రత్త పడవచ్చు. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. ఉదయం ఈ నీళ్లను సేవిస్తే రోజంతా యాక్టివ్‌గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. ఎంత పనిచేసినా అలసట రాదు. నీరసం కూడా ఉండదు. ఇక ఈ సీజన్‌లో మన శరీరం పొడిబారిపోతుంది. కొందరికి చర్మం ఈ సీజన్‌లోనే పగులుతుంది. అలాంటి వారు తేనెను తీసుకుంటే ఉపశమనం లభిస్తుంది. తేనె చర్మానికి సహజసిద్ధమైన మాయిశ్చరైజర్‌లా పనిచేస్తుంది. దీంతో చర్మం ఎల్లప్పుడూ తేమగా ఉంటుంది. పొడిబారదు, పగలదు. తేనెతో ఫేస్ ప్యాక్‌లు కూడా వేసుకోవచ్చు. దీంతో ముఖం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తుంది. ముడతలు, మచ్చలు తగ్గిపోతాయి. నిద్రలేమి..: రాత్రి పూట మీకు నిద్ర సరిగ్గా పట్టడం లేదా.. అయితే తేనెను తీసుకుంటూ ఉంటే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. తేనెలో ట్రిప్టోఫాన్ అనే అమైనో యాసిడ్ ఉంటుంది. అందువల్ల తేనెను తీసుకుంటే ఇది మన శరీరంలో సెరొటోనిన్, మెలటోనిన్‌గా మారుతుంది. ఇది నిద్రను ప్రోత్సహించే హార్మోన్. కనుక రాత్రి పూట తేనెను తీసుకుంటే మైండ్ రిలాక్స్ అయి చక్కగా నిద్ర వస్తుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారు కుంటారు. తేనెలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. అందువల్ల తేనె మనల్ని బ్యాక్టీరియా, వైరస్‌ల నుంచి రక్షిస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో శరీరం వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడుతుంది. ఇన్ఫెక్షన్లు తగ్గేలా చేస్తుంది. అధిక బరువుకు..: తేనెలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని వాపులు,నొప్పుల నుంచి రక్షిస్తాయి. చర్మ కణాలు డ్యామేజ్ అవకుండా చూస్తాయి. దీంతో సూర్యుని నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల బారినుంచి రక్షణ లభిస్తుంది. తేనె వల్ల శరీరం హైడ్రేటెడ్‌గా మారుతుంది. కోల్పోయిన ద్రవాను తిరిగి పొందుతుంది. వేసవిలో ఇది ఎంతో మేలు చేస్తుంది. శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటుంది. ఎండ దెబ్బ తగలదు. అలాగే అధిక బరువును తగ్గించడంలోనూ తేనె అద్భుతంగా పనిచేస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే గోరు వెచ్చని నీటిని ఒక గ్లాస్ తీసుకుని అందులో రాస్త తేనె వేసి కలిపి తాగుతుంటే శరీరంలోని కొవ్వు కరుగుతుంది.

# ఈ టీనేజర్ స్టైలే వేరు!

టీనేజీ ఓ రంగుల ప్రపంచం. అందులోని ఆకర్షణలు వేరు. దుస్తులు, ఫ్యాషన్లు, అవుటింగ్‌లు, చాటింగ్‌లు, సిరీస్‌లు, రీల్సు.. ఇవన్నీ వాళ్లవైన ఆస్తులు, ఆసక్తులు. కానీ అదే టీనేజీలో ఉన్న ‘సంస్కృతి కొండూరు’ తన ప్రపంచంలో ఉంటూనే, తన చుట్టూ ఉన్న ప్రపంచం బాగు గురించి ఆలోచిస్తున్నది. అలాంటి దృక్పథమే ఆమెను టీసీఎస్ సంస్థ నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో విజేతగా నిలిపింది. అంతేకాదు, టీనేజీ పిల్లలు డ్రగ్స్‌కు బానిసవ్వకుండా, డిజిటల్ ప్రపంచంలో భద్రంగా ఉండేలా సర్టిఫికెట్ కోర్సులనూ రూపొందిం చింది. కౌమారుల్లో ఆర్థిక అక్షరాస్యతనూ పాదుకొల్పేలా మరో కోర్సునూ రూపొందించ నున్నట్టు చెబుతున్న పద్నాలుగేండ్ల సంస్కృతి తన గురించి పంచుకున్న ఆసక్తికరమైన ముచ్చట్లు..



నేను విను విలువల్ని ఎక్కువ ప్రేమిస్తాను. అంటే ఒక చెట్టుకు వేర్లు ఎలాగో, మనిషికి విలువలు అలా. మనం వాటి ఆధారంగానే నిలబడగలుగుతాం. అవెంత బలంగా ఉంటాయో మనం అంత గట్టిగా నిలబడగలం అని నమ్ముతాను. నేను మొన్న విజేతగా నిలిచిన టీసీఎస్ (టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్) అయాన్ ఇంటెలిజెమ్ పోటీల్లో వీటికి సంబంధించే ఎన్నో ప్రశ్నలు ఎదురయ్యాయి. ఇందులో సార్వజనీన విలువలు (యూనివర్సల్ వ్యాల్యూస్) అనే ప్రత్యేక అంశం ఉంది. అలాగే విశ్వ పౌరసత్వం (గ్లోబల్ సిటిజన్‌షిప్), కమ్యూనికేషన్ స్కిల్స్, సృజనాత్మకత–ఆవిష్కరణలు లాంటి అయిదు అంశాలు ఉంటాయి. నిజానికి అన్నీ గొప్పవే. అయితే ఆరో తరగతిలో మొదటిసారి ఈ పోటీల్లో పాల్గొన్నప్పుడు ఈ సార్వజనీన విలువలు అనే అంశం నన్నెంతగానో ఆకట్టుకుంది. ఎవరి విలువలు వారికి ఉంటాయి. ఏ దేశమైనా ప్రాంతమైనా కానీ అందరికీ కలిపి ఉండేవే సార్వజనీన విలువలు. తొలిసారి ఇందులోనే నాకు విజేతగా బహుమతి వచ్చింది. ఇక, మనం ఎంత బాగా మన భావాలు వ్యక్తీకరిం చగలిగితే అంత బాగా ఎదుటి వాళ్లకు మనం అర్థం అవ్వగలం, అలాగే ఎదుటి వాళ్లను అర్థం చేసుకోగలం. అదే కమ్యూనికేషన్ స్కిల్. ఈసారి నేను అందులోనే గెలిచాను. దేశంలోని పెద్ద స్కూళ్ల నుంచి రెండువేల మందిదాకా ఈ పోటీలకు వచ్చారు. ఇందులో నా బలం ఏంటి అంటే, సహానుభూతి(ఎంపథీ) అని చెబుతాను. అదే అన్ని విలువలకు అమ్మలాంటిది అనిపిస్తుంది నాకు.

ఏదైనా పోటీలో విజేతగా నిలవడం అన్నది ఎవరికైనా ఆనందాన్ని కలిగించే విషయమే. ఇంతకుముందు కూడా రకరకాల పోటీల్లో బహుమతులు వచ్చాయి. కానీ, నాకు బాగా ఇష్టంగా అనిపించింది మాత్రం ఈ టీసీఎస్ అయాన్ ఇంటెలిజెమ్‌యే. ఎందుకంటే అది నా ఆలోచనా విధానాన్ని విస్తృతం చేసింది. నా మనసుకు సరిపడే విషయాల్ని నలుగురితో పంచుకుని వాటి గురించి మరింత లోతైన అభిప్రాయాలు ఏర్పడేలా చేసింది. నిజానికి ఇవన్నీ నాకు అమ్మానాన్న ల దగ్గరినుంచే వచ్చాయి. ‘ఇప్పుడు నీకు ఏముంది అని కాదు, వ్యక్తిగా నువ్వు ఎవరు అన్నదే ముఖ్యం’ అని చెబుతారు వాళ్లెప్పుడూ. మా అమ్మ పేరు సుమతి. తెలంగాణ ఇంటెలిజెన్స్ ఐజీగా పనిచేస్తున్న ఐపీఎస్ అధికారిణి, మీలో చాలామందికి తెలిసే ఉంటుంది కదూ! నాన్న పేరు శ్రీనాథ్. ఆయన బిజినెస్‌మెన్. ప్రస్తుతం నేను హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్నాను. టీనేజర్ల కోసం టీనేజరే: మా టీనేజర్లకు ఎలాన్ మస్క్ కన్నా ఎక్కువ యాటిట్యూడ్ ఉంటుంది. అందుట్లోనూ ఇప్పుడు ప్రపంచమంతా అరచేయంత తెరమీద అందుబాటులోకి రావడంతో అన్నీ మాకు తెలుసు అన్న భావనలోనే ఉంటున్నారు. దానికి తోడు చుట్టూ ఉండే స్నేహితులు, అందుబాటులో ఆకర్షించే మద్యపానం, సిగరెట్లు, డ్రగ్స్ ఇలా అన్నీ వీళ్ల మీద విపరీతంగా ప్రభావం చూపుతుంటాయి. ఎక్కడిదాకో ఎందుకు, ఉదాహరణకు సినిమాలు చూడండి. ఓ పక్క అందులోని వ్యక్తి మందు తాగుతూ జోకులేస్తూ ఉంటాడు. దాన్ని చూసి అందరూ నవ్వుతుంటారు. మరోచోట కొందరు ఫ్రెండ్స్ కలిసి పంచ్‌లు వేసుకుంటూ ఉంటారు. అందులో కొంతమంది సిగరెట్ కాలుస్తుంటే, మరి కొందరి చేతుల్లో గ్లాసులుంటాయి. కింద మాత్రం మద్యపానం, ధూమపానం ఆరోగ్యానికి హానికరం అని రాస్తారు. అది ఎవరు పట్టించుకుంటారు చెప్పండి? సినిమాలు, సీరియళ్లు, సిరీస్‌లు విషయం ఏదైనా ఫన్‌ను మద్యంతోనో, సిగరెట్‌తోనో లేదా డ్రగ్స్‌తోనో కలిపి చూపిస్తారు. అది ఫన్ కాదు సరికదా.. ప్రమా దం. కానీ టీనేజర్లు ఇవి చూస్తారు, ఫర్వాలేదు అనుకుంటారు. మొదట ఫన్, తర్వాత అడిక్షన్, మళ్లీ ఫన్.. ఇలా ఒక చక్రంలాగా ఉంటుంది. దాన్నుంచి వాళ్లు బయటపడలేక పోతున్నారు. ఆరోగ్యాలు పాడైపోతున్నాయి.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215